

## మహ్మద్ రిజ్వాన్‌పై వేటు?

ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఆతిథ్య పాకిస్తాన్ పేలవ ప్రదర్శన కనబరిచిన సంగతి తెలిసిందే. చెత్త ఆటతీరుతో టోర్నీ లీగ్ స్టేజిలోనే పాక్ ఇంటిముఖం పట్టింది. 29 ఏళ్ల తమ సొంతగడ్డపై జరుగుతున్న ఐసీసీ టోర్నీలో పాకిస్తాన్ కనీస పోటీ ఇవ్వలేకపోవడాన్ని ఆ దేశ మాజీలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పాక్ జట్టుపై ఇంటా బయట విమర్శల వర్షం కురుస్తునే ఉంది. న్యూజిలాండ్‌తో తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఓటమి చవిచూసిన పాకిస్తాన్.. భారత్‌పై 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. బంగ్లాదేశ్‌తో జరగాల్సిన మూడో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో కనీసం ఒక్క విజయం కూడా లేకుండా పాకిస్తాన్ తమ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని ముగించింది. ఈ క్రమంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.


సోమవారం
హైదరాబాద్
03.03.2025

సంపుటి : 15 సంచిక: 174
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV

# చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక


# మరో 20 ఏళ్లు నేనే ముఖ్యమంత్రి!

## ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే 20 ఏళ్లు సీఎంగా ఉంటే..

- బీజేపీ, బీఆర్ఎస్ నేతల బతుకు బస్టాండవుతుదని భయం
- పాలమూరు రైతు బిడ్డ సీఎం అయితే చూసి ఓర్వలేరా?
- మీరు ఏలడానికి పుడితే.. మేం బిచ్చమెత్తుకునేందుకు పుట్టామా?
- నా కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం అయ్యిండని కిషన్‌రెడ్డికి కడుపుమంట
- రాష్ట్రానికి మోదీ చేయాలనుకున్నా.. కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు
- తన రహస్య మిత్రుడు కేసీఆర్ దిగిపోయాడని ఆయన బాధపడుతున్నారు
- పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పండ బెట్టారని బీఆర్ఎస్ నేతలను అడుగుతున్నా



**చట్టం హైదరాబాద్:** తెలంగాణకు బీజేపీ, బీఆర్ఎస్ ఏం చేశాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రూ. 21వేల కోట్ల రుణమాఫీ జరిగిందా? లేదా? చెప్పాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారం నేర్పించిందని తెలిపారు. వనపర్తి విద్యార్థిగా తెలంగాణకు వన్నెతెచ్చాడనే కీర్తి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలనప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. 'గతంలో వనపర్తి రాజకీయాల్లో కక్షలు, ధన ప్రభావం ఉండేది కాదు. ఐదేళ్ల క్రితం ఇక్కడి నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. కేసీఆర్ పదేళ్లు తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మోదీ 12 ఏళ్లుగా ప్రధానిగా ఉన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకుల తప్పుడు ప్రచారాన్ని రైతులు తిప్పికొట్టాలి. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నా ఎక్కడైనా కోతలు విధించామా? రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామా?లేదా? మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నాం. 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. సభ్యుల సంఖ్య కోటికి చేర్చాలని ప్రయత్నిస్తున్నాం. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేయాలని కృషి చేస్తున్నాం. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే రేవంత్‌రెడ్డి మరో 15.. 20ఏళ్లు సీఎంగా కాంగ్రెస్ అధికారంలో ఉంటే .. తమ బతుకు బస్టాండ్ అవుతుందని భాజపా, భారాస నేతలు భయపడుతున్నారు. పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పండ బెట్టారని భారాస నేతలను అడుగుతున్నా. కృష్ణా జలాలను ఏపీ సర్కారు రాయలసీమకు కొల్లగొట్టుకు పోతుందంటే అందుకు కారణం కేసీఆర్. 811 టీఎంసీల్లో 511 టీఎంసీలు ఆంధ్రాకు తీసుకెళ్లండని కేసీఆర్ సంతకం పెట్టారు. ఆ సంతకమే ఇవాళ తెలంగాణ రైతాంగానికి శాపంగా మారింది. ఎస్ఎల్‌బీసీ పాపాల భైరవుడు కేసీఆర్ కాదా? పదేళ్లు భారాస పాలనలో ఎస్ఎల్‌బీసీ పనులు ఆగిపోవడం వల్లే కుప్పకూలింది. టన్నెల్‌లో 8మంది ప్రాణాలు పోవడానికి కారణం కేసీఆర్. కేసీఆర్‌ను నమ్మినందుకే పాలమూరు పడావు పడింది. అప్పుడే నన్ను దిగు..దిగు అని కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అంటున్నారు. పాలమూరు రైతు బిడ్డ సీఎం అయితే చూసి ఓర్వలేరా? కేసీఆర్.. మీరు ఏలడానికి పుడితే.. మేం బిచ్చమెత్తుకునేందుకు పుట్టామా? పాలమూరు ప్రజలకు తెలివితేటలు లేవా? మీ మాదిరిగా మేం చదువుకోలేదా?

**అమెరికా నుంచి తెప్పించి..**

మామునూరు ఎయిర్ పోర్టు ప్రధాని మోదీ ఇచ్చారు.. నేనే తెచ్చానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెబుతున్నారు. అదే నిజమైతే.. మెట్రో రాలేదు, ఆపింది మోదీనే కదా? మూసీ ప్రక్షాళనకు నిధులు రాలేదు.. ఆపింది మోదీనే కదా?. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తరభాగం నేనే తెచ్చానని కిషన్‌రెడ్డి చెబుతున్నారు. దక్షిణ భాగం ఆగిపోయింది. ఆపింది మీరే కదా? పాలమూరు రంగారెడ్డికి 60 టీఎంసీల నీటి కేటాయింపులు పదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఆపింది మీరు కాదా? వస్తేనేమో ఆయన ఖాతాలో రాసుకుంటారు.. రాకపోతేనే రేవంత్‌రెడ్డి ఏం చేయలేదంటారు. సికింద్రాబాద్‌లో వరద బాధితులకు కిషన్‌రెడ్డి ఏం చేశారు. నా కంటే చిన్నోడు రాష్ట్రానికి సీఎం అయ్యిండని కిషన్‌రెడ్డికి కడుపుమంట. కిషన్‌రెడ్డి.. మీ దగ్గర మోదీ, ఈడీ, సీబీఐ ఉండొచ్చు. ఎంతకాలం ఈడీ, సీబీఐని చూపించి బెదిరిస్తారు? మేం ఎవరికీ భయపడం. మోదీ మనకు ఏదో ఒకటి చేయాలనే ఆలోచనలోనే ఉన్నారు. మోదీ చేయాలనుకున్నా.. కిషన్‌రెడ్డి సైంధవుడిలా అడ్డు పడుతున్నారు. తన రహస్య మిత్రుడు దిగిపోయాడని కిషన్‌రెడ్డి బాధపడుతున్నారని' సీఎం ప్రశ్నించారు. ఎలాంటి ప్రాణ నష్టం ఉండకూడదనే ఉద్దేశంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో మనుషులు, మిషిన్లతో పాటు అవసరమైతే రోబోల సాయం తీసుకునే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సొరంగంలో 8మంది గల్లంతైన నేపథ్యంలో సహాయకచర్యలను సీఎం, మంత్రులు టన్నెల్‌లోకి వెళ్లి స్వయంగా పరిశీలించారు. అనంతరం ఎస్ఎల్‌బీసీ వద్ద అన్ని విభాగాల అధికారులు, ఏజెన్సీలతో సహాయక చర్యలపై సమీక్షించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను 200506లో ప్రారంభించారు. 2014 తెలంగాణ ఏర్పడే నాటికి 32 కిలోమీటర్ల టన్నెల్ పూర్తయింది. కానీ, గత పదేళ్లుగా భారాస ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదు. ఈ పనులు చేస్తున్న సంస్థ విద్యుత్ బిల్లులు చెల్లించలేదని విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశారు. దీంతో గత పదేళ్లుగా టన్నెల్ పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించాలని నిర్ణయించాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రాజెక్టును పూర్తి చేయాలని.. ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించాం. టన్నెల్ బోరింగ్ మిషన్‌కు కావాల్సిన విడి భాగాలను అమెరికా నుంచి తెప్పించి పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకున్నాం.



## జనం అడుక్కోవడానికి అలవాటుపడ్డారు

- చేయిచాచి వారివల్ల సమాజం బలహీనమవుతుంది
- కేంద్ర మాజీ మంత్రి ప్రహ్లాద్ పటేల్ వివాదాస్పద వ్యాఖ్యలు

**మధ్యప్రదేశ్:** బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి, మధ్యప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రహ్లాద్ పటేల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రజలు చేయి చాచేందుకు అలవాటు పడిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. రాజగఢ్ జిల్లాలో వీరాంగన రాణి అవంతీబాయ్ లోధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై ప్రసంగించిన సందర్భంగా ప్రహ్లాద్ పటేల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రభుత్వం నుంచి అడుక్కుని తీసుకునేందుకు ప్రజలు అలవాటుపడ్డారు. నేతలు వచ్చినప్పుడల్లా వారికి గంపనిండుగా అర్జీలు ఇస్తుంటారు. స్టేజీలపైన నేతలకు పూలమాలలు వేసి చేతుల్లో అర్జీలు పెడుతుంటారు. ఇది మంచి అలవాటు కాదు. ఇలా అర్థించే బదులు ఇచ్చే అలవాటును పెంపొందించుకోవాలి. దాంతో సమాజంలో సంస్కారం పెరగడంతోపాటు జీవితం ఆనందమయం అవుతుంది' అన్నారు. చేయిచాచే వారివల్ల సమాజం బలహీనమవుతుందని, ఉచితాలకు ఆకర్షితులు కావడం ధీర మహిళల లక్షణం కాదని పటేల్ చెప్పారు. అమరులను గౌరవించుకోవడం అంటే వారు చూపిన మార్గంలో వారి ఆదర్శాలకు అనుగుణంగా జీవించడమేనని అన్నారు. నిజమైన దేశ భక్తులు చేయిచాచి అర్థించినట్టు మనం ఎక్కడైనా విన్నామా..? అని ప్రశ్నించారు. నర్మదా పరిక్రమ యాత్రికుడిగా తాను దానాలు స్వీకరించానని, కానీ అవి నా కోసం కాదని, నాకు ఏదైనా ఇచ్చినట్లు చెప్పే వ్యక్తి ఎవరూ లేరని అన్నారు.



## ఎస్ఎల్బీసీ నీటి ధార ఎక్కడిది?

- టన్నెల్ లోపలికి వస్తున్న నీటి జాడను కనుగొనేందుకు పరిసర ప్రాంతాల్లో సర్వే
- కుర్తిపెంట, టేకుల సర్వ ప్రాంతంలో గుర్తించిన అధికారులు

**చట్టం నాగర్ కర్నూల్:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్లో ప్రమాదంపై తొమ్మిదో రోజూ సహాయక చర్యలు కంటిన్యూ ఉన్నాయి. మధ్యాహ్నం లోపలకి వెళ్లిన రెస్క్యూ టీంను బృందం మొదటిసారి దాదాపు 11 గంటల పాటు మట్టి, రాళ్లు, శిథిలాలను తొలగించింది. అయితే పెరిగిన నీటి ఊటతో బురద పెరుగు తోందని సిబ్బంది ఆందోళన పడుతున్నారు. అయితే శిథిలాల్లో చిక్కుకున్న 8 మంది కార్మికులు దాదాపు విగత జీవులుగా మారినట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. ఇప్పటికే ఎన్టీఆర్ఐ, జీపీయార్ఎస్ కార్మికుల ఆనవాళ్లు గుర్తించిన సిబ్బంది.. వారి డెడ్ బాడీలను బయటకు తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. అయితే సహాయక చర్యలు, తవ్వకాలకు నిరంతర నీటిఊట అడ్డంకిగా మారుతోంది. మరో వైపు టన్నెల్ లోపలికి వస్తున్న నీటి జాడను కనుగొనేందుకు జీఎస్ఐ బృందాలు. నల్లమల అటవీ ప్రాంతంలోని తెల్లాపూరు, మల్లెలతీర్థం పరిసర ప్రాంతాలలో సర్వే నిర్వహిస్తున్నారు. నాలుగు మృతదేహాలను గుర్తించిన ప్రాంతంలో 8 మీటర్ల వరకు మట్టి, రాళ్ళు తొలగించారు. మరో 3 మీటర్లు తొలగిస్తే కానీ ఏ విషయం తేలే అవకాశం లేదని సమాచారం. టైం పట్టే చాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి రెస్క్యూ బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. సహాయక చర్యల్లో 12 టీములు, 600 మందికి పైగా సిబ్బంది పాల్గొన్నారు.

## కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

### నేడే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

- ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న కౌంటింగ్ ప్రక్రియ
- కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం
- కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపుకు ఏర్పాటు
- గ్రాడ్యుయేట్స్ కోసం 21 టేబుళ్లు, టీచర్స్ కోసం 14 టేబుళ్లు ఏర్పాట్లు
- పట్టభద్రుల ఓట్ల లెక్కింపులో కీలకంగా మారనున్న రెండో ప్రాధాన్యత ఓటు
- తెలుగు రాష్ట్రాల్లో తేలనున్న ఆరుగురు అభ్యర్థుల భవితవ్యం



**చట్టం కరీంనగర్:** తెలుగు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27వ తేదీన చెరో మూడు చొప్పున మొత్తం ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. నేడు కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ కు అధికారులు కరీంనగర్ ఇండోర్ స్టేడియంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్ తో కలిసి కౌంటింగ్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన పిజియన్ బాక్స్ లను, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు ప్రక్రియ రెండు రోజుల పాటు కొనసాతుందని తెలిపారు. కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల కోసం మొత్తం 21 టేబుళ్లు, టీచర్స్ ఓట్ల కోసం 14 టేబుళ్ళు సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు ఉంటారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ సిబ్బంది 3 షిఫ్ట్ లలో విధులు నిర్వహిస్తారని వెల్లడించారు.

గెలుపు ధీమా..

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఆ పార్టీ శ్రేణులు బలంగా చెబుతున్నాయి. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ చేయగా బీజేపీ నుంచి మల్క కొమరయ్య, పీఆర్టీయు అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ అభ్యర్థిగా వై.అశోక్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పోటీ చేశారు. అయితే మొదటి ప్రాధాన్యత ఓటుతోనే కొమరయ్య గెలిచే అవకాశాలున్నాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. టీచర్స్ ఓట్లు మొత్తం 27088 కాగా 24968 మంది టీచర్స్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ 92.17 శాతం నమోదు అయింది. టీచర్స్ ఎమ్మెల్సీ గా గెలువాలంటే 12485 ఓట్లు రావాలి.

**రెండో ప్రాధాన్యత ఓట్లు కీలకం..**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో రెండో ప్రాధాన్యత ఓటు కీలకంగా మారనుంది. పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీ చేశారు. భారీ సంఖ్యలో అభ్యర్థులు పోటీ చేయడంతో జంబో బ్యాలెట్ వినియోగించారు. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి, బిజేపి నుంచి చిన్నమైల్ అంజిరెడ్డి, బిఎస్పీ అభ్యర్థిగా పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా సర్దార్ రవీందర్ సింగ్ పోటీ చేశారు. మొత్తం ఓట్లు 3 లక్షల 55 వేల 159 మంది ఓటర్లు ఉండగా.... 2 లక్షల 50 వేల 328 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మునుపెన్నడు లేని విధంగా ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ 70.48 శాతం నమోదు అయింది. పోలింగ్ భారీగా నమోదు కావడం అభ్యర్థులు ఎక్కువగా ఉండడంతో కౌంటింగ్ ఆలస్యం అయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ గా గెలువాలంటే ఒక లక్షా 25 వేల 165 ఓట్లు రావాలి...కానీ గెలిచేందుకు కావాల్సిన కోటా ఓట్లు మొదటి ప్రాధాన్యత ఓట్లు ఎవరికి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. రెండో ప్రాధాన్యత ఓటు కీలకంగా మారనుంది. మొదటి ప్రాధాన్యత ఓట్లతో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ముందున్నా కావాల్సిన కోటా ఓట్లు రాకుంటే రెండో ప్రాధాన్యత ఓట్లతో ప్రసన్న హరికృష్ణకు మేలు అవుతుందనే ప్రచారం జరుగుతుంది. మరి పట్టభద్రులు ఎవరికి పట్టం కట్టబోతున్నారనే దానిపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.



## కాంగ్రెస్ సర్కార్‌ను వదిలిపెట్టం

- పంటలు ఎండిపోతున్నాయి.. చూస్తూ ఊరుకోం
- 48 గంటల్లో నీళ్లు వదలకుంటే మంత్రి ఛాంబర్ ముందు ధర్నా
- మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**చట్టం రాజన్న సిరిసిల్ల:** కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మండు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు.

**కేసీఆర్ మీద కోపంతో..**

కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## నీరు లేక ఎండుతున్న పంటలు... రైతుగోస పట్టించుకోని అధికారులు



**చట్టం, ఇందల్‌వాయి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుల గోస తీరుతదని, బిఆర్ఎస్ అధికారంలో ఉండి రైతులను పట్టించుకోలేదని నానా యాగి చేశారు. అధికార మార్పిడి జరిగి కాంగ్రెస్ పార్టీ అధికా పగ్గాలు చేపట్టి ఏడాది కావస్తున్నా రైతుల గోస మాత్రం తీరలేదు. మండలంలోని పలు గ్రామాలలో వేసిన పంట వేసినట్టే చేతికి అందకుండా ఎండిపోతుందని రైతులు వాపోతున్నారు. కారణం గ్రౌండ్ వాటర్ లేక పొలాలన్ని ఎండిపోతున్నాయని రైతుల గోడు పట్టించుకునే నాధుడే లేడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుళ్ల (అధికారుల)కు ఫోన్ చేసి తమ గోడు వెలబోసుకుంటే ఎలక్షన్ కోడ్ ఉంది అని దాటవేస్తున్నారు. ఎన్నికల కోడు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ఉండడానికి అన్న విషయం కూడా అధికారులకు తెలియడం లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని వాపోతున్నారు. పంటలు ఎండిపోతున్నాయి మహాప్రభు అంటే ఎన్నికల కోడు అడ్డు వచ్చిందని అధికారులు సమాదానం ఇవ్వడం విడ్డూరంగా ఉందని అధికారుల తీరుపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అధిచేస్తాం, రైతులకు ఇది చేస్తాం అంటూ ఉపన్యాసాలతో ఉదరగొట్టిన పాలకులు పట్టించుకోరు... రైతులకు ఎల్లవేలల అందుబాటులో ఉండాల్సిన అధికారులు సమస్య సమయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం. రైతుల కథనం ప్రకారం 40 నుండి 45 ఎకరాల పంట నష్టం జరుగుతుందని అంచనా... దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని, అదే విధంగా విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యేకి కోరుతున్నారు.

## మేఘ్యా నాయక్ తండాలో తాగునీటి ఎద్దడి




**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని మేఘా నాయక్ తండాలో గత పది రోజులుగా తాగునీటి కోసం తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తండాలో ఉన్న బోరు మోటర్ చెడిపోయి పది రోజులుగా తాగడానికి నీరు లేక చుట్టుపక్కన వ్యవసాయ బోరుబావుల నుండి నీరు తెచ్చుకుంటున్నామని గిరిజనులు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వేసవి ఆరంభంలోనే ఇలాంటి సమస్య ఎదురవుతే తాము తండాలో ఎలా ఉండాలో అర్థం కాని పరిస్థితి ఉందని మహిళలు వాపోతున్నారు. నీటి పంపు చెడిపోయి తాగునీటికి గోస పడుతున్నామని పంచాయతీ అధికారులకు చెప్పింనా నేటికి పట్టించుకోలేదని అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలని కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందినా బెగరి లక్ష్మీ శుక్రవారం రోజున ప్రమాదవశాత్తు హైదరాబాద్ లో చనిపోవడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ఆదివారం బెగరి లక్ష్మీ కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బెగరి లక్ష్మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. బాదలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్లం భూమయ్య,
నర్వ శంకర్,ప్రకాష్, దేవరాజ్,మసాని పెట్ చిన్న సాయిలు, మెంబర్ కాశిరం,గౌతమ్, విట్టల్, రమేష్,శేఖర్, రమేష్ ,పోతురాజు సాయిలు, కొల్పుల కాశిరం,సాయిలు తదితరులు ఉన్నారు

## అంబులెన్స్ లో బిడ్డకు జన్మనిచ్చిన గర్భిణి



**చట్టం, నారాయణఖేడ్:** ప్రసవం కోసం ఆస్పత్రికి వెళుతున్న ఓ గర్భిణి మార్గ మధ్యలో అంబులెన్స్లోనే పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. వివరల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం సుక్కల్ తీర్థ్ గ్రామానికి చెందిన నడిమి దొడ్డి సురేఖ ఆదివారం నాలుగో కాన్పు కోసం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా మార్గం మధ్యలో డెలివరీ అయింది. అనంతరం కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు డ్రైవర్ను అభినందించారు.

## సాగు నీటిని పొదుపుగా వాడుకోవాలి

- బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి



**చట్టం, నవీపేట్ :** వేసవి ప్రారంభమైనందున రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి రైతులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు జన్నెపల్లిలోని పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించేందుకే వచ్చానని అన్నారు. అధికారులు కింది ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలీ సాగర్ లిఫ్ట్ కెనాల్ ద్వారా కింది ఆయకట్టు వరకు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పంటలకు సరిపడా నీరు అందిన తర్వాతనే చెరువులు నింపుకోవాలని రైతులకు సూచించారు. రైతులు నీటిని వృధా చేయకుండా సాగు నూటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ భగవాన్, నాయకులు మోహన్ రెడ్డి, బుడ్డ.సంజీవరెడ్డి, రాజేందర్ గౌడ్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందుబాటులో ఉంది..సొసైటీ చైర్మన్..






**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం పుల్కల్ పి ఏ సి ఎస్ సొసైటీలో యూరియా అందుబాటులో ఉన్నాయి అని సొసైటీ చైర్మన్ పట్లోల్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. యాసంగి కాలంలో వరి పంట అధికంగా పుల్కల్ సొసైటీ పరిధిలో పండిస్తారు కనుక రైతులకు యూరియా అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఆదివారం నాడు సొసైటీకి 450 యూరియా బస్తాలు వచ్చినాయి అని రైతులకు అవసరమైన వారు సొసైటీ వచ్చి తీసుకెళ్లగలరని విజ్ఞప్తి చేశారు. పుల్కల్ సొసైటీలో యూరియా ఎప్పుడు కొడతా రాలేదని రైతులు ఆందోళన చెంద అవసరం లేదని అన్నారు. చైర్మన్ తో పాటు సెక్రెటరీ సాయి ప్రకాష్ ఉన్నారు.

# త్రీ భాషా సూత్రం తో .. మాతృభాషలు కనుమరుగెనా.!

- దక్షిణాది రాష్ట్రాలలో భాషా యుద్ధం చేయాల్సిందేనా...?
- వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863






**చట్టం, నిర్మల్ ప్రతినిధి ;** దక్షిణాదిన ఉన్న రాష్ట్రాలలో మాతృభాషలను కనుమరుగు చేసే అవకాశం కూడా లేకపోలేదని, కేంద్రం ఈ కుట్రలు మానుకోవాలని దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న ముఖ్యమంత్రులు, మాతృభాషా ప్రేమికులు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, నిరసరన వ్యక్తం చేస్తున్న వేళా, దక్షిణాది రాష్ట్రాలలో మరోసారి ఈ వివాదం తీరపైకి తెస్తున్నారు. త్రి భాషా సూత్రం కింద హిందూ భాషను అమల్లోకి తీసుకురావాలన్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వేళ కేంద్ర మౌనం పాటించడం ఓ ఏడాదిలో తమిళనాడులో ఎన్నికలు ఉండడం ఇది అనుకూలమా ప్రతికూలమా అనేది చూస్తే ప్రాంతీయ భాషలు కనుమరుగు అయ్యే అవకాశాలు లేకపోలేదని గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమం నడిపించిన సందర్భాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం కూడా లేకపోలేదు. ఈ రోజులలో మాతృభాషను మరిచిపోయి ఆంగ్లభాషకు అలవాటు పడ్డారు. ఇదే తరుణంలో హిందీ భాషను కూడా ప్రాంతీయ రాష్ట్రాల పైన రుద్దడం ఇటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రలలో ఈ ప్రభావం ఎక్కువగా చూపెడుతుందని చెప్పాలి. అత్యధికంగా భాషా ప్రేమికులు ఈ రాష్ట్రాలలో ఎక్కువగా ఉండడం మాతృభాష అనే మమకారం కన్నతల్లితో సమానంగా చూసుకోవడం అనేది ఈ రాష్ట్రాలలో ప్రద్యానత ఇస్తుంటారు. జాతీయ విధానాన్ని పూర్తిగా స్వీకరించలేక పోతే ప్రస్తుతం అమలవుతున్న సామగ్రా శిక్ష అభియాన్ కింద రాష్ట్రాలకు కేటాయించాల్సిన నిధులు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిలిపివేస్తాం అనడం చూస్తే బలవంతంగా అయినా సరే హింది ని అమలు చేయాల్సిందే అనే విధంగా కేంద్రం హుకుం జారీ చేయడం పట్ల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ కొన్ని ప్రాంతీయ భాషలను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం, ప్రాంతీయ భాషలలో ఎక్కడకు వెళ్లిన బోర్డులు సూచికలు లేకపోవడం ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల వారు తీవ్రంగా ఖండిస్తున్న వేళ కేంద్రం ఈ విధంగా వ్యవహరించడం పట్ల మరోసారి దక్షిణాది రాష్ట్రాలతో కేంద్రానికి యుద్ధం తప్పదా అనే విధంగా జరుగుతుందని చెప్పాలి. తెలుగు అనే భాష దేశంలోనే అనేక రాష్ట్రాలలో కూడా మాట్లాడుతారు. కానీ తెలుగు భాషకు కేంద్రం సరైన గుర్తింపు ఇవ్వకుండా జాతీయస్థాయి హోదా కల్పించకుండా నిర్లక్ష్యం చేసిన సందర్భాలు లేకపోలేదు ఇలాంటి పరిస్థితులలో హిందీ భాషను అమలు చేస్తే తెలుగు భాషా కనుమరుగైనట్లు కదా. అప్పుడు త్రీ భాష సూత్రాన్ని మనం వెతిరికించాల్సిన అవసరం ఉంటుంది. పక్క రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు మద్దతిస్తూ త్రీ భాష సూత్రాన్ని వ్యతిరేకించాలని తెలుగు భాష ప్రేమికులు కూడా హిందీ భాషకు వ్యతిరేకంగా ఉద్యమం చేయవలసి ఉంటుంది. బలవంతపు హిందీ భాషలను నేర్చుకోవడం చాలా కష్టంగానే ఉంటుంది. ఇప్పటికిప్పుడు హిందీ భాష నేర్చుకోవాలంటే తెలుగు భాషను పూర్తిగా మర్చిపోవాల్సిన పరిస్థితి. అత్యధికంగా ఆంగ్ల భాష పై మక్కువ చూపుతూ తెలుగు భాషకు ప్రద్యానత సరిగా లేకుంటే పోయిందని ఇప్పటికే తెలుగు భాష పండితులు మండిపడుతున్నారు. పరదేశ భాషలు నేర్చుకోవడం తప్ప మాతృభాషను మరిచిపోవడమే ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వాలు తీసుకుని నిర్ణయాన్ని రాష్ట్రాలు కూడా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని దానికి తెలుగు భాష పండితులు కూడా సంఘటితం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణలోని పలువురు మేధావులు సూచిస్తున్నారు. స్వతంత్రం పొందిన జనవరి 25న కొత్త రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత అనేక హిందీ తెర రాష్ట్రాలు ఎండిని ఏకైక అధికార భాషగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు తీవ్రంగా వ్యతిరేకించారు సందర్భాలు లేకపోలేదు. అప్పటి మద్రాస్ రాష్ట్రంలో డిఎంకె ద్రవిడ మన్నేట్ర కజగం నేతృత్వంలో హిందీ వ్యతిరేక ఉద్యమం సాగింది. 1965 జనవరిలో విద్యార్థుల మద్దతు హిందీ వ్యతిరేక ఉద్యమం హింసాత్మక సంఘటనలతో రెండు నెలల పాటు సాగింది తెలిసిందే. పారా మిలిటరీ ప్రమయంతో ఇద్దరు పోలీసులతో సహా 70 మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి హిందీ యేతర రాష్ట్రాలు కోరుకున్నంత కాలం ఇంగ్లీష్ అధికార భాషగా కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. 1967లో ఇందిరాగాంధీ ప్రభుత్వం అధికార భాషల చట్టాన్ని సవరించింది.ద్విభాషా విధానాన్ని నిర్ధారించింది 1968, 1986లో కూడా హిందీ వ్యతిరేక ఉద్యమాలు కొనసాగాయి. కేంద్ర ప్రభుత్వం హిందీ భాషను అమలు చేసుదు తప్పనిసరి అన్నప్పుడల్లా దక్షిణాది రాష్ట్రాలలో ఈ ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయి. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రాంతీయ రాష్ట్రాలలో హిందీ భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నం కాకుండా అధికారం చేపట్టేందుకు కూడా ఇదో ప్రయత్నంగా భావించుతుందని ప్రాంతీయ రాష్ట్రాలలో ఉన్న మేధావులు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికైనా హిందీ భాషను బలవంతపు ప్రయత్నాలు మానుకోవాలని మేధావులు సూచిస్తున్నారు. హిందీ భాష వల్ల ప్రాంతీయ భాషలు పూర్తిగా కనుమరుగాయ అవకాశాలు ఉన్నాయని. ఆంగ్ల భాషతోనే సరిగా మాతృభాషను నేర్చుకోలేకపోతున్నారని ఇప్పుడు హిందీ భాషా రుద్దితే పూర్తిగా మాతృభాష కనుమరుగు చేసినట్లే అవుతుంది. కేంద్రం వెనక్కి తగ్గుతుందా ప్రాంతీయ రాష్ట్రాలలో మరోసారి యుద్ధ వాతావరణం తెస్తుందా.. చూడాల్సిందే.

## ఘనంగా శ్రీ పాదరావు జయంతి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని ప్రభుత్వం మార్చి 2న రాష్ట్ర వేడుకగా నిర్వహించింది. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు దుదిల్ల శ్రీ పాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ ఓ మాట్లాడుతూ, స్వర్గీయ శ్రీపాద రావు సర్పంచ్‌గా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానంలో ఎమ్మెల్యేగా, శాసనసభ స్పీకర్‌గా సేవలందించారని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకుడిగా ఎదిగారన్నారు. ఈ సందర్భంగా, శ్రీపాద రావు సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శివరాజ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌట గ్రామంలో మెగా వైద్య శిబిరం




**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండలం కౌట గ్రామంలో ఆదివారం బిగ్ టీవీ ఆధ్వర్యంలో రెండోసారి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మెగా ఉచిత మెడికల్ క్యాంప్ని నిర్వహించగా గ్రామ ప్రజల నుండి విశేష ఆదరణ వచ్చింది. నిజామాబాద్, బాసర ప్రభుత్వ ప్రయివేట్ డాక్టర్లు విశాల్, డాక్టర్. ఆకాశ్, డాక్టర్. బలగం పవన్ కుమార్ కలిసి వివిధ రకాలతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు సమస్యలను అడిగి తెలుసుకుని వైద్యాన్ని అందించారు. అనంతరం ఉచిత మందులను అందజేశారు. ఈ మెడికల్ క్యాంపులో 100కు పైచిలుకు గ్రామస్తులు వచ్చి పరీక్షలు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. మెరుగైన ఆరోగ్యం కోసం మెగా క్యాంపుకు వచ్చిన రోగులకు సూచనలు చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మెగా వైద్య శిబిరంకు అనారోగ్య సమస్యలపై గ్రామ ప్రజలకు అవగాహనతో పాటు వైద్యుల చేత మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, గ్రామస్తులు ఏఎన్ఎం ఆశ వర్కర్లు బిగ్ టివి బాసర రిపోర్టర్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పిఆర్ఓ రామేశ్వర్ విల్లాస్ గ్రామ సర్పంచ్ సోలంకే మధు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం



- రామయంపేట్ విద్యుత్ ఏ డి ఆదాయ్య

**చట్టం మెదక్ ప్రతినిధి :** విద్యుత్ మోటర్లు,వాటర్ హీటర్ లు పెట్టడం వల్ల కరెంటు లోడు ఎక్కువ కావడంతో ట్రిప్ అవడంతో కరెంటు రాక పోవడం జరుగుతుంది అన్ని రామయంపేట్ విద్యుత్ ఎడి ఆదాయ్య అన్నారు. చేగుంట మండలం కెర్నల్ పల్లి పల్లి గ్రామంలో గత 15 రోజులుగా ఉదయం కరెంట్ సక్రమంగా రావడం లేదని గ్రామస్తులు ఆందోళన చేశారు. గ్రామంలో ఇప్పటి కె రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు బిగించడం జరిగింది. అదనంగా మరో ట్రాన్స్ఫార్మర్ బిగించేందుకు ఏర్పాట్లు చేశామని యం ఎల్ఎల్సీ ఎన్నికలు రావడంతో జాప్యం జరిగిందని గ్రామస్తుల కు వెల్లడించారు దీనితో గ్రామస్తులు తమలో కొందరు తొందర పడ్డారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈ భారత్, గ్రామస్తులు ప్రవీణ్ గౌడ్, శంకర్, పుల్లయ్య, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా లయన్స్ 62 వ వార్షికోత్సవం




**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాదు నగర శివారులోని కమ్మసంఘ భవనంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాదు 62వ వార్షికోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ జిల్లా గవర్నర్ నగేష్ పంపటి ముఖ్యాతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ సేవలను మరింతగా విస్తరించాలని సూచించారు. లయనిజంలోకి కొత్త వారిని తీసుకువచ్చి సేవా కార్యక్రమాల్లో మమేకం చేయాలన్నారు.. ప్రోగ్రామ్ చైర్మెన్ డి.నర్సింహరాజు, లయన్స్ పూర్వ గవర్నర్లు ప్రకాష్ రావ్, లక్ష్మి, పెంటయ్య, బసవేశ్వర రావు, గందాని శ్రీనివాసరావు, ఓబుల్ రెడ్డి, వీటీ రాజ్ కుమార్, వీరేశం, జిల్లా కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి మధు, లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాదు అధ్యక్ష కార్యదర్శులు అవన్ కుమార్, శంకర్, కోశాధికారి జయంత్, రీజియన్ చైర్మెన్ అనిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కామోల్ లో మహాలక్ష్మి వార్షికోత్సవం

- బోనమెత్తిన స్థానిక ఎమ్మెల్యే



**చట్టం, భైంసా :** Gనిర్మల్ జిల్లా భైంసా మండలం కామోల్ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ హాజరై మహాలక్ష్మి బోనాల పండుగ శుభ సందర్భంగా బోనమెత్తి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తమ ముక్కులను తీర్చుకున్నారు. అనంతరం వీరికి విడిసి సభ్యులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో విడిసి సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ ఆరద దైవంగా భావించి మహాలక్ష్మి అమ్మవారి లకు ప్రతి సంవత్సరం ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పాడు పసి గోదా గోవు గ్రామంలో ఉన్న చిన్న పెద్ద గ్రామ ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ వేద పండితుల వేద మంత్రాలు మధ్య ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులకు ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**చట్టం, భైంసా :** ముధోల్ నియోజకవర్గం లోని పలు మండలాల్లో ఆదివారం మంచి ముహూర్తం ఉండడంతో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నవ దంపతుల వధూవరులను ఆశీర్వచనం అందించిన స్థానిక శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ యువ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆశీస్సులు అందించి అక్షంతలు వేసి నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ పవిత్రమైన ఆశీర్వచనం అందించారు. వీరి వెంట భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు స్థానికులు బంధువులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- పాల్గొన్న శ్రీ నారాయణ్ రావు పటేల్ గారు



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోని శ్రీ నర్సింహ కళ్యాణ మండపంలో గౌరీ శంకర్ పంక్షన్ హాల్ లో LB కన్వెన్షన్ హాల్ లో పలు వివాహాలలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదివారం పలు వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన నవ దంపతులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ అక్షంతలు వేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
సోమవారం
03.03.2025


# బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలి

**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం సమన్వయ కమిటీ సమావేశం జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అధ్యక్షతన జరుగగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పాల్గొన్నారు. సమావేశంలో కథలాపూర్ మండల బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా గుండారపు గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కల్లూరి రమేష్ యాదవ్, మేడిపెల్లి మండల అధ్యక్షులుగా ఆదే లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, బీమారం మండలం అధ్యక్షులుగా సుధవేని భూమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు స్వామి లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ప్రకటించినారు. కొండ దేవయ్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు రానున్న 20252026 బడ్జెట్లో బీసీ జనాభ ప్రాతిపదికన, బీసీ సంక్షేమం కొరకు నిధులు కేటాయించాలని, రోజు, రోజుకు అంతరించి పోతున్న బీసీ కులాల చేతి వృత్తులను కాపాడుట కొరకు అన్ని బీసీ కుల సంఘాలకు ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, అట్టి కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు. జిల్లా సమన్వయ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మొదట 50 రోజులు చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా, పటిష్ట వంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరగక పోవడం వలన చాల కుటుంబాలు సర్వేలో నమోదు కాకపోవడంతో, ప్రభుత్వం రెండవ సారి 12 రోజులు చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన రీ సర్వే కూడ, ప్రభుత్వం నిర్ణయించిన గడువు సరిపోక సంపూర్ణంగా జరుగలేదని, మరొక 15 రోజుల గడువును పెంచి సంపూర్ణంగా సర్వే పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సంపూర్ణంగా కులగణన జరగకపోతే బీసీల జనాభ తగ్గి బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలతో పాటుగా సంక్షేమ కార్యక్రమాలు తగ్గుతాయని నరేందర్ అన్నారు. బీసీ సాధికారిత సంఘం బలోపేతం కావడానికి, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మేన్ కమిటీలతో పాటుగా అన్ని అనుబంధ సంఘాల కమిటీలను ఈ నెల 15 వరకు వేయాలని, అదేవిధంగా ఈ నెల చివర్లో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల సదస్సును నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణన సర్వేలో, కులగణన సర్వే చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేకముగా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం పలు తీర్మానాలు చేయడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న వివిధ మండలాల అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు బీసీ సాధికారిత సంఘం అనుబంధ సంఘాలకు సంబంధించిన నియామక నమూనా పత్రాలను కొండ దేవయ్య మరియు పొలాస నరేందర్ లు మండలాల వారీగా అందజేశారు. సమావేశానికి జిల్లా బీసీ సాధికారిత సంఘం సమన్వయ కమిటీ సభ్యులు గాజుల బాలయ్య, బొప్పా దేవయ్య, తీగల శేఖర్ గౌడ్, అంకారపు మహేష్, గుజ్జే శివరామ్, గుజ్జే తార, మెరుగు జల, కమాగౌడ్ కందుకూరి, చింతకుంట వెంకటేష్, కనపర్తి సుధాకర్, ఆదేపు చంద్రకళ, ఇళ్లందుల వెంకటేష్, మెరుపుల మహేష్, సామనపెల్లీ అనిల్, పెరుగు ఎల్లయ్య, ముద్రాకోల వెంకన్న, పుల్లూరి శ్రీనివాస్, సిహెచ్.రామస్వామి గౌడ్, మిడిదొడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకలో పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్

**చట్టం, బోథ్ :** ఆదివారం రోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక గార్డెన్స్ లో మేటపెల్లి నారాయణ (RTC కండక్టర్ ) కుమారుడు శివ వివాహ వేడుక జరిగింది. ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ ఆశీర్వదించారు. ఆయనతో పాటు నాయకులు మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్ధం పోతారెడ్డి, పాల శంకర్, ఎండీ సద్ధం, కపిల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నరసింహ ఆలయ దర్శనం


- **టీజేఎస్ నాయకులు వినోద్ కుమార్**




**చట్టం, ముదోల్ :** తెలంగాణ రాష్ట్ర సమితి ముందు నియోజకవర్గ విద్యార్థి విభాగం ఇన్చార్జ్ సర్దార్ వినోద్ కుమార్ కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు అనంతరం వీరికి వేద పండితులు వేదమంత్రాలు మధ్య మహా మంగళహారతి నుంచి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను బహూకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రం దర్శించుకోవడం వలన చాలా ఆనందంగా అనిపించిందని ఇలాంటి క్షేత్రాలు దేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని వారు తెల్పారు.

## 33 సంవత్సరల గురు పట్టాభిషేక :సాతులూరి అంతయ్య

**చట్టం.జీలుగుమిల్లి :** గురుత్వం ఎంతో పవిత్రమైనదని, దర్భగూడెం పీటర్ అండ్ పౌలు విచారణ గురువులు సాతులూరి అంతయ్య అన్నారు. సహాయ గురువులు హృదయ రాజు మాట్లాడుతూ.. విచారణ గురువులు అంతయ్య 33 సంవత్సరల గురు పట్టాభిషేక వార్షికోత్సవాన్ని దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువుగా అనేక మంది విశ్వాసులకు దేవుని సువార్తను అందించారని చెప్పారు. దేవుడు ఇచ్చిన అభిషేక వరంతో అంతయ్య ఆయన సేవలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దివ్య బలిపూజలను సమర్పించారు. విచారణ గురువు అత్తయ్య మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా గురుత్వంలో గడపడం దేవుని ఆశీర్వాదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ వినయ, ప్రిన్సిపాల్ అమల, సిస్టర్ ఫాతిమా, సిస్టర్ ప్రేమలత, సంఘ పెద్దలు, కె.ప్రకాశం, బి. బాలస్వామి, డి. రవి డి.కన్నయ్య, మహిళలు ఉపదేశి జి.రాంబాబు, గ్రామాల ఉపదేశిలు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ అధ్యక్షుని కుమారుని వివాహ వేడుకల్లో పోలవరం ఎమ్మెల్యే



**చట్టం.జీలుగుమిల్లి :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు గారి కుమారుని వివాహ వేడుకలలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు, పోలవరం నియోజకవర్గ ఏడు మండలాల జనసేన ప్రెసిడెంట్లు, నాయకులు కార్యకర్తలు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఒకరి దుర్మరణం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం వేంపేట గ్రామ శివారులో ఎస్సార్ ఫంక్షన్ హల్ ఎదురుగా ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కోరుట్ల పట్టణంలోని కొత్తగా విలినమైన ఏకిన్ పూర్ గ్రామానికి చెందిన నర్సరెడ్డి(65) మరణించాడు. మేట్ పల్లి పోలీసుల కథనం ప్రకారం మేట్ పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి నర్సారెడ్డి ద్విచక్ర వాహనాన్ని ఢీకోట్టడంతో నర్సరెడ్డి ఎగిరి బస్సుటైర్ కిందపడడంతో తల పగిలి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ప్రమాదంలో నర్సరెడ్డి భార్య అనసూయ కూడా తీవ్ర గాయాలు కావడంతో మేట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాగా పరిస్థితి విషమంగా ఉండడంటో మెరుగైన వైద్యం కోసం ఆమెను నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్ గుర్రం రాజేష్ ప్రమాదం అనంతరం అక్కడి నుండి పారిపోగా కేసు నమోదు చేసి నిందితులకోసం గాలిస్తున్నట్లు తెలిపారు.కాగా నర్సరెడ్డికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

## సేవ భారతి ఫౌండేషన్ ఉచిత వృద్ధాశ్రమము ప్రారంభం

**చట్టం, శంషాబాద్ :** శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో సేవా భారతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గోపీచంద్ నూతనంగా ఏర్పాటు చేసిన సేవా భారతి ఫౌండేషన్ వృద్ధాశ్రమమును ఆదివారం శంషాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వృద్ధాశ్రమం ప్రారంభించడం అభినందనియమన్నారు. వృద్ధుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్, దండు ఇస్తారి, యాటకారి సిద్దేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ స్పందన, వీరేశం, ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, శ్రీశైలం, మైలారం రాజు, కుమార్ గౌడ్, సుధాకర్ గౌడ్, దాసు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన చైర్మెన్ మోహన్ రావ్ పటేల్

**చట్టం, ముదోల్ :** ముధోల్ మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు, తాలూకా సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్ మాతృమూర్తి ఇటీవల పరమపదించడం జరిగింది. ఆదివారం ముధోల్ లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలియజేసిన ప్రజా ట్రస్ట్ చైర్మెన్ భోస్లే మోహన్ రావు పటేల్ అదేవిధంగా ముధోల్ మండలం ఫరదిలోని బ్రహ్మణ్ గావ్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మెన్ దేవేందర్ రెడ్డి మాతృ మూర్తి ఇటీవల పరమపదించడం జరిగింది. బ్రహ్మణ్ గావ్ లోని నివాసానికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తేల్పి సంతాపం తెలియజేసిన ప్రజా ట్రస్ట్ చైర్మెన్ భోస్లే మోహన్ రావు, పటేల్వీరి వెంట గ్రామస్తులు పలువురు బీజేపీ నేతలు ఉన్నారు.



## నటరాజ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

- **ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**చట్టం న్యూస్,శివ్వంపేట :** శివ్వంపేట మండల సీనియర్ రిపోర్టర్ నటరాజ్ గౌడ్, జన్మదిన సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి,శాలువాతో ఆదివారం నాడు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ , టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్లు గాని బైటి శ్రీనివాస్ గౌడ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాటికొండ రాజశేఖర్ గౌడ్, చంద్రకళ శ్రీశైలం, సీనియర్ నాయకులు కృష్ణారావు, రామచంద్ర గౌడ్, యాద గౌడ్, మహేందర్ రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మగ్దూంపూర్ అనాధాశ్రమంలో నటరాజ్ గౌడ్ అభిమానులు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.శివ్వంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, గౌరవ అధ్యక్షులు,, ఇసుగారి మల్లేష్, ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు. బాసంపల్లి పోచగౌడ్, వి,రాజు, కిషోర్ గౌడ్, పల్లె వీరేష్, కొత్త కుమ్మరి ప్రకాష్, పోల్దాస్ వెంకటస్వామి, సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.




## ఖత్రి సమాజ్ రాష్ట్ర సభ్యునికి సన్మానం




చట్టం ఆర్మూర్:ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు ఇటీవల సోమ వంశీయ సహస్రార్జున క్షత్రియ పట్కరి, ఖత్రి సమాజ్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ మెంబర్ గా నియామకమైన జెస్సు అనిల్ కుమార్ ను సన్మానించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు. ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్, పట్టణ ఉపాధ్యక్షులు దొండి ప్రకాష్, పట్టణ కార్యదర్శి మిరియాల్కర్ కిరణ్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ, మండల అధ్యక్షులు కలిగోట ప్రశాంత్, నరేష్ చారి, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉదయ గౌడ్, ఓబిసి మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు బాశెట్టి రాజ్ కుమార్, కార్యదర్శి బట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరి శ్రీశారద పీఠంలో శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతిని కలిసిన మంచాల జ్ఞానేందర్

**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని అమ్మ వెంచర్లో శ్రీవారాహి అమ్మవారి ఆలయాన్ని ప్రముఖ సమాజిక సేవకర్త మంచాల జ్ఞానేందర్ అమ్మవారి ప్రేరణతో నిర్మించనున్న విషయం విధితమే. ఆలయ నిర్మాణంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా నిర్విఘ్నంగా పూర్తి అయ్యేలా ఆశీర్వదించాలని శృంగేరిలోని శ్రీశారద పీఠంలో గల శ్రీశ్రీశ్రీవిధుశేఖరభారతీ వారిని ప్రార్థించారు. ఆలయ నిర్మాణంలో అమ్మవారి అనుగ్రహం సంపూర్ణంగా ఉందని ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆలయ నిర్మాణం జరుగుతుందని ఆయన అనుగ్రహించారు. మంచాల జ్ఞానేందర్ వెంట నిజామాబాద్కి చెందిన పశుపతి పంతులు, కరీంనగర్కి చెందిన మహేశ్వర్ శర్మ తదితరులు ఉన్నారు.



## బ్రైన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయం




**చట్టం, రామకృష్ణాపూర్:** శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఇంటర్ విద్యార్థి శ్రీశాంత్ బ్రెన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సమాచారాన్ని వారి కుటుంబ సభ్యులు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ కు సమాచారం అందించడంతో ట్రస్టు సభ్యులు వెంటనే మానవత్వంతో స్పందించి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి స్వయంగా వెళ్లి ఆ విద్యార్థి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకోని ఆ కుటుంబానికి అండగా నిలిచారు. దింతో ఆ కుటుంబ సభ్యులు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డి. ప్రేమ్ కుమార్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధన్నూర్ భీమన్న జాతర

**చట్టం, బోథ్ :** బోథ్ మండలంలోని ధన్నూర్ భీమన్న జాతర కనుల పండగల జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల నుండి భక్తులు బీమన్నను దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యి భీమన్న కు ప్రత్యేక పూజలు చేశారు. ఆ దేవుని ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ఆనందంగా ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరారు. ఇప్పటికే నాలుగు లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించామని వచ్చే సంవత్సరం నాటికీ ఆలయ నిర్మాణానికి ఆలయ అభివృద్ధి కి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వారి సేవాలు స్ఫూర్తిదాయకం : ఎస్పీ జానకి షర్మిల



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు సాయుధ దళ ముఖ్య కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పోలీసు అధికారులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలను స్మరించుకున్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్గా ఉన్న సమయంలో ప్రజాసేవ కోసం చేసిన విశేష కృషిని కొనియాడారు. ఆయన అనుసరించిన నిష్పక్షపాత వైఖరి, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలను అధికారి గణం గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, శ్రీపాద రావు గారి జీవితం, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో ప్రజా సేవ చేయడానికి ప్రతినిత్యం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు రాంనిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామకృష్ణ, ఆర్.ఎస్ఐ లు వినోద్, రవి.ఏం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్ల బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పలు వివాహ శుభకార్యాల్లో హాజరై నూతన వధూవరులను బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు మోస్రా మండల కేంద్రంలోని మోటాడి రెడ్డి సంఘంలో కలిసి చందూర్ మాజీ సర్పంచ్ కర్లం సాయి రెడ్డి యొక్క అన్న కర్లం శంకర్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులు భరత్ రెడ్డి కీర్తి రెడ్డి చింతకుంట మాజీ సర్పంచ్ సుభాష్ రెడ్డి తమ్ముడు లక్ష్మణ్ రెడ్డి కుమార్తె కు శుభాకాంక్షలు తెలిపారు. వర్ని మండల కేంద్రంలోని సిసిడి ఫంక్షన్ హాల్లో జాకోర రావుట్ల గంగవ్వ గంగారాం కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులు శివకుమార్ అనుప కు శుభాకాంక్షలు తెలిపారు. బీర్కూర్ మండల కేంద్రంలో బీర్కుర్ మాజీ ఎంపీటీసీ సందీప్ కుమారుడు శ్రీకర్ కుమార్తె శాన్విల నూతన వస్త్రధారణ మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ మండలం పోచారం జనరల్ ఫంక్షన్ హాల్ లో పోచారం గ్రామస్థులు వెంకట్ రాములు చారి కుమార్తె వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులు పవిత్ర విఠల్ చారి కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, వర్ని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా, వైస్ చైర్మన్ కొత్తిమీరకర్ లక్ష్మణ్, ఉమ్మడి మండల మాజీ రైతు కోఆర్డినేటర్ పిట్ల శ్రీరాములు, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, తోటరాజు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## అలరించిన మల్ల యోధుల కుస్తీ పోటీలు



**చట్టం, కుబీర్ :** కుబీర్ మండలం పార్డి (బి) గ్రామంలో కొనసాగుతున్న శివరత్రి వేడుకలులో భాగంగా ఆదివారం జరిగిన కుస్తీ పోటీలు అందరిని అలరించాయి. జాతర సందర్భంగా పాలు దుకాణాలు వెలసినదింతో చివరి రోజైన ఆదివారం రోజున ముందుగా శ్రీ రాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి డప్పు చప్పుల మధ్యన ఆలయానికి వచ్చి శ్రీరాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి కుస్తీ పోటీలను ప్రారంభించారు. ముందుగా టెంకాయతో ప్రారంభమైన కుస్తీ చివరి వరకు కొనసాగాయి. ఈ కుస్తీ పోటీలో పాల్గొనేందుకు కుబీర్ మండలంతో పాటు తనూర్, కుంటలు, బైంసా, మహారాష్ట్ర లోని నాందేడ్, భోకర్, హిమాయత్ నగర్ తో పాటు చుట్టూ ప్రక్కల నుంచి అధిక సంఖ్యలో మల్లాయోధులు హాజర్యారు. ఈ పోటీలను తిలికించడనికి జిల్లాలోని పాలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 7వేలు నగదు రెండో బహుమతి 3500 అందజేశారు. ఫార్డి బి గ్రామానికి చెందిన ఇందూర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఆలయనికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చెపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ అధ్యక్షులు వి మోహన్ తూము రాజేశ్వర్, పోశెట్టి, శేరి సురేష్, గాయకవాడ్ తుకరం, బాబు మడి ప్రవీణ్, బ్యారప్ కానోబా ఆయా గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. కుబీర్ ఎస్ ఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు భారీ బందోబస్త్ చెపట్టారు.

## కత్తిపోట్ల కలకలం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం దేగాం గ్రామంలో పాత కక్షల కారణంగా ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరు వర్గాల మధ్య దాడి కత్తిపోట్ల కు దారి తీసింది. బాధితుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం ఐనర్ల నాగరాజు 25 సంవత్సరాలు, తండ్రి గంగాధర్ పని నిమిత్తం ఇంటి నుండి బయటకు వచ్చాడు. గ్రామంలోని నారాయణ మందిరం వద్ద బైక్ పైన కూర్చుని ఉన్న నాగరాజును ముగ్గురు వ్యక్తులు క్రాంతి, శ్రీధర్, శ్రీకాంత్, అశోక్ ల మధ్య ఘర్షణ జరిగి అడ్డగించి పైశాచికంగా కత్తిపోట్లతో పొడిచారు. హుటహుటిన 108 అంబులెన్స్ కు కాల్ చేయగా క్షతగాత్రున్ని ప్రథమ చికిత్స నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. క్షతగాత్రుడి శరీరంలో సుమారు పది చోట్ల కత్తిపోట్లతో గాయపరిచాడు. ఇంకో వర్గం వారు సైతం అదే ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రాగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం జరిగింది. ఆర్మూర్ ప్రభుత్వ ఆసూపత్రిలో క్షతగాత్రుడి తండ్రి గంగాధర్ 100కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వివరాలను సేకరించారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్య చికిత్స అందించడం కొరకు నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు ఐవిఎఫ్ కే గర్వ కారణం..

- **ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్..**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహాము ఆధ్వర్యంలో సంవత్సరకాలంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 22 మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఈ ఘనతను సాధించిన మొట్టమొదటి సంస్థగా భారత దేశంలో నిలపడం అభినందనీయమని హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐవిఎఫ్ ఢిల్లీ అధ్యక్షులు అశోక్ అగర్వాల్ అన్నారు. ఈ విజయానికి కారకులైన తెలంగాణ ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు సేవాదళ్ చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ ఎర్రం చంద్రశేఖర్ లను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ అగర్వాల్ మాట్లాడుతూ దేశంలోనే ఇప్పటివరకు ఏ సంస్థ సాధించినటువంటి రికార్డును తలసేమియా చిన్నారుల కోసం రక్తాన్ని అందజేయడం ద్వారా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ , కామారెడ్డి రక్తదాతల సమూహం జరిగిందని,చిన్నారుల ప్రాణాలను కాపాడు కోసం ఇప్పటివరకు 4500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తల సేమియా సికిల్ సెల్ సొసైటీ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలకు అందజేయడం సాధారణ విషయం కాదని సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే పట్టు వదలని విక్రమార్కుడు..

- **బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్.**



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ ఎమ్మెల్యే పట్టువదలని విక్రమార్కుడు, మంచి మానవత్వ వాది అన్నారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, ఆదివారం రోజు ఆయన మాట్లాడుతూ, ఎంఎల్ఏ గా గెలిచిన తరువాత రాకేష్ రెడ్డి, నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి వివిధ సమస్యలను తెలుసుకొని గల్ఫ్ బాధితుల, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలలో ఉండే విద్యార్థుల కష్టాలతో పాటు ఎన్నో సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రస్తావించి పట్టు వదలని విక్రమార్కుడుగా అధికారుల చుట్టూ, మంత్రుల చుట్టూ తీరిక లేకుండా తిరిగి నందిపేట్ మండలం అయిలాపూర్ గ్రామ సాంఘిక సంక్షేమ వసతి గృహానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూపాయలు 2.40 కోట్లు మంజూరు చేయించడం అభినందనీయమన్నారు.ఇవే కాకుండా ప్రజలు ఎదురుకొంటున్న ఎన్నో సమస్యల మీద స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకోనివెళ్లారన్నారు. ఆర్మూర్ అసెంబ్లీలో రామ రాజ్యమే ధ్యేయంగా, అవినీతికి తావులేకుండా పాలన సాగించడం రాకేష్ రెడ్డి ధ్యేయం అని ఆయన అన్నారు.

## ఘనంగా బేడీల మైసమ్మ జాతర

- **బోనాల ఉరేగింపుతో ప్రత్యేక పూజలు.**

**చట్టం నిజాంసాగర్ :**



నిజాంసాగర్ మండలంలోని గొర్గల్ గ్రామంలో ఆదివారం బేడీల మైసమ్మ జాతరను పురస్కరించుకుని బోనాలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుండే ఆలయంలో భక్తులు భారీగా చేరుకొని అభిషేకాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోల్ల దుర్గారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, ఆశన్న,శ్రీకాంత్ రెడ్డి,మహేందర్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జక్రాన్ పల్లిలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

- **కేంద్ర మంత్రులను కలిసిన ఎంఎల్ఏ పైడి.**



**చట్టం ఆర్మూర్:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరబాద్ లో ఆదివారం రోజు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు లను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారితో నిజామాబాద్ జిల్లాలోని జక్రాన్ పల్లిలో నూతన విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాలని గతంలో పంపిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. విమానాశ్రయ ఏర్పాటు వల్ల చుట్టూ పక్కల ప్రాంతాలు అభివృద్ధితో పాటు తెలంగాణ విశ్వ విద్యాలయం, బాసర ట్రిపుల్ ఐటి కి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని కోరారు. ఈ విమానాశ్రయ ఏర్పాటు వల్ల ఉత్తర తెలంగాణ లో పారిశ్రామిక రంగం, ఉద్యోగ రంగం, వ్యవసాయ రంగం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని వివరించడం జరిగిందన్నారు. ఇందుకు మంత్రులు సానుకూలంగా స్పందించారని ఎంఎల్ఏ తెలియజేశారు.

## నిరుపేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

- **ఇల్లేందుల శ్రీధర్ లత దంపతుల పెళ్లిరోజు సందర్బంగా**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలానికి చెందిన మనల అశోక్ దుబాయ్ లో గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా అతనికి ముగ్గురు ఆడపిల్లలు వారి ఆర్థిక పరిస్థితి దీనంగా ఉందని తెలుసుకొని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా నిరుపేదలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వారికి మా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు.

# శ్రీ శివ సాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్



**చట్టం, భీమ్‌గల్ :** భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని ఉన్న శ్రీ శివ సాయి హాస్పిటల్ ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని విజయవంతంగా 5వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, యజమాని డాక్టర్ సాయి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మండలం బడా భీమ్‌గల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు ని గ్రామ వీడిసి అధ్యక్షుడు సాయిబాబా, ఆస్పత్రి మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయికుమార్ యాదవ్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయికుమార్ యాదవ్ మాట్లాడుతూ. హాస్పిటల్ ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని విజయవంతంగా 5వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఇప్పటి వరకు 22 ఉచిత క్యాంపులు నిర్వహించామని 23 క్యాంప్ బడా భీమ్‌గల్ గ్రామంలో పెట్టడం జరిగిందన్నారు. మెగా ఉచిత క్యాంపులో మేము అనుకున్న దాని కంటే ఉచిత క్యాంపుల వల్ల ప్రజలు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. ఉచిత క్యాంపులో సుమారు 100 మంది చిన్న పిల్లలకు, 300 మంది పెద్దలకు ఉచిత క్యాంపులో వచ్చారని వారందరికీ ఉచిత వైద్యం పరీక్షలు చేసి మందులు కూడా ఇచ్చామని ముఖ్యంగా చిన్నపిల్లలు వైద్య పరీక్షల కోసం వచ్చారని అంతేకాకుండా మహిళ డాక్టర్ ఉండడంతో పెద్ద మొత్తంలో మహిళలు కూడా వచ్చి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఇకముందు కూడా మండలంలోని ప్రజలు వచ్చి మా ఊరు ఒక హెల్త్ క్యాంపు నిర్మించాలని కోరితే భీమ్‌గల్ మండలంలోని గ్రామంలో మా శివ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని ఆస్పత్రి డైరెక్టర్ సాయి కుమార్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బడా భీమ్‌గల్ గ్రామ వీడీసీ అధ్యక్షుడు సాయిబాబా, మాజీ వీడీసీ అధ్యక్షుడు కిషన్ మాట్లాడుతూ, భీమ్‌గల్ పట్టణంలో పెద్ద మనసుతో శివ సాయి హాస్పిటల్ వారు చేస్తున్న సేవను అందరూ ఉపయో గించుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో కాని వైద్యం శివ సాయి వారు ఇస్తున్న మంచి సేవలు చాలా ఆనందిస్తున్నామని కార్పొరేట్ వైద్యశాలకు తలపించే విధంగా వైద్యం అందుతుందని. ఈ మధ్యకాలంలో కేవలం అనారోగ్యంతో వెళ్తున్న రోగికి డబ్బులతో పాటు ప్రాణాలు మిగులకు పోగా కడుపు శోకం మిగులుతుందని అన్నారు. ఇలాంటి సమయంలో మంచి సేవలు అందిస్తున్న శివ సాయి యాజమాన్యానికి డాక్టర్ లకు అభినందించారు. గ్రామస్తులు గ్రామ వీడీసీ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు అనంతరం ఉచిత వైద్య అందించిన డాక్టర్ లకు శాలువాతో సత్కరించారు. వైద్యానికి వచ్చిన రోగులను మమ్మల్ని చూసి మాకు మందులు ఇవ్వడంతో చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఉచిత వైద్య చేసిన డాక్టర్లను దేవుడు చల్లగా ఉంచాలని కోరుకున్నారు. ఉచిత క్యాంప్ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ లు, డాక్టర్ సూర్య నారాయణ,జనరల్ సర్జరీ & ఫిజియోషన్,డాక్టర్ జైపాల్ ఎంబిబిఎస్ డి.ఎన్.బి పెడిఆత్రిక్స్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్.ప్రదీప్తి గర్భిణి &శ్రీ వైద్య నిపుణులు.డాక్టర్ అనిల్ కుమార్, క్రిటికల్ కేర్ జనరల్, డాక్టర్ లతో వైద్యం చేయించడం జరిగిందని మేనేజ్మెంట్ సాయికుమార్ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బడా భీమ్‌గల్ వెల్డింగ్ శీను, వీడీసీ ఉపాధ్యక్షుడు దండు మహేష్, వీడీసీ సభ్యులు, గ్రామ నాయకులు బుర్ర శ్రీనివాస్, పల్లె మహిపాల్ , వెల్తుర్తి కిషన్, నెల్ల శ్రీనివాస్,మూత లింబాద్రి, దొకటి స్వామి,నెల్ల భోజన్న, గ్రామ నాయకులు, శివ సాయి ఆస్పత్రి సిబ్బంది.అవంతిక, రమ్య,నందిని, లావణ్య, షాబుద్దీన్, ఆలం,కృష్ణ, ముకేశ్, ప్రకాష్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొచ్చేరి మైసమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ ;**భక్తులకు కోరిన మెక్కులు తీర్చే కొచ్చేరి మైసమ్మ తల్లి కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో వెలిచిన ఒక చెట్టు కింద భక్తుల కోరిన మెక్కులు తీర్చే తల్లిగా పేరు మైసమ్మ ఆలయానికి ఆదివారం, మంగళవారం, శుక్రవారం భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి అక్కడే వానభోజనాలు నిర్వహిస్తారు. ఆలయానికి ఒక ప్రత్యేకత మైలారం గ్రామంలో మైసమ్మ తల్లి పేరున ప్రతి ఇంట్లో ఒకరి పేరు , తల్లి పేరుతో నామకరణం చేయించుకుంటారు, వారంలో మూడు రోజులు ,వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తారు అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## గొడవలు వద్దురాజీ ముద్దు : ఎస్సై కొత్తపల్లి రవి




**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండల పరిధిలోని ఉన్న గ్రామస్తులకు అన్ని వివాదాలకు గల కారణమైన కోర్ట్ కేసులు ఉంటే గొడవలు వద్దు రాజీలు ముద్దు అని ఎస్సై కొత్తపల్లి రవి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వివాదాలు పెంచుకోవాలనుకుంటే జీవితాంతం కొనసాగుతాయి. ఒకవేళ కలిసి ఉండాలని నిర్ణయించుకుంటే ఇప్పుడే సమసిపోతాయి.వివాదాలు కావాలా? రాజీలు కావాలా? మీరే తేల్చుకోండి అని ఎస్సైకొత్తపల్లి రవి తెలిపారు. ఈనెల 8 న హుజురాబాద్ కోర్టులో "జాతీయ మెగా లోక్ అదాలత్" ఉంది. కాబట్టి మీపై కానీ, మీకు తెలిసిన వారిపై కానీ ఏవైనా కేసులు ఉంటే, వాటిని రాజీ చేసుకోవడానికి ఇది మంచి అవకాశమని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా మూసివేయవచ్చన్నారు.ఈ లోక్ అదాలత్‌లో క్రింది కేసులను రాజీ చేసుకోవచ్చు, యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, మోసం (చీటింగ్) కేసులు, వివాహ సంబంధిత కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు,కరోనా సమయంలో నమోదైన మాస్క్ ధరించని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగంగా మద్యం సేవించిన కేసులు ,ఇతర రాజీపడదగిన కేసులుఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దీని కోసం ఫిర్యాదుదారుడు మరియు నిందితులు అందరూ తమ ఆధార్ కార్డుతో జె ఫ్ సీఎం కోర్టు హుజురాబాద్/కేశవపట్నం పోలీస్ స్టేషన్‌కు రావాలని ఎస్ఐ రవి తెలిపారు.

## బేడిల మైసమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



చట్టం,నిజాంసాగర్ : నిజాంసాగర్ మండలం గోర్గల్ గ్రామంలో బేడిల మైసమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.మైసమ్మ చల్లని చూపులు జుక్కల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని,ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం ఏఎంసి చైర్మన్ మనోజ్ కుమార్,అజ్జం దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ది వరంగల్ డిస్ట్రిక్ట్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు




**చట్టం /పరకాల** వరంగల్లోని శివనగర్ లో గల ది వరంగల్ డిస్ట్రిక్ట్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం లో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో కార్యవర్గం పాత కమిటీ నే తిరిగి ఎన్నుకుంది.ఈ సమావేశం లో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ హనుమకొండ,వరంగల్ జిల్లా లోని మండల కార్యవర్గ సభ్యులు,జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వారంతా కలిసి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు,కోశాధికారిగా నరసింహారెడ్డి ని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు అరుంధతి పరమేశ్వర్,పున్నమి రాజేందర్ రెడ్డి,సరస్వతి రమేష్,ఆకుల హరేందర్, యామిని వెంకట్రావు, కిసాన్ సత్యనారాయణ రెడ్డి, గాయత్రి రామచంద్రారెడ్డి ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడిగా పనిచేసి అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణంలో కీలక భూమిక పోషించి,ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అసోసియేషన్ బిల్డింగ్ ను ఎవరు కని విని ఎరుగని రీతిలో నిర్మాణం చేసినందుకుగాను ,అసోసియేషన్ ఉన్నతికి పాటుపడినందుకుగాను, అసోసియేషన్ నాయకులంతా హర్షం వ్యక్తం చేశారు.

## కబ్జాకు గురవుతున్న గజ్యా నాయక్ తండ అంగడి బజార్ ...



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** మాచారెడ్డి మండల కేంద్రం గాజ్యా నాయక్ తండ అంగడి బజార్ లోని గ్రామపంచాయతీ కి చెందిన స్థలం రోజు రోజుకు కబ్జాకు గురవుతుందని మాజీ ఉప సర్పంచ్ తోకల కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగడి బజార్లో వారి పర్మిషన్ వరకు ఇల్లు కట్టుకొని రోడ్డుమీదికి రేకుల షెడ్డు వేసుకొని కబ్జాకు గురి చేసుకుంటున్నారని గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారికి తెలిపిన పట్టించుకోవడంలేదని తోకల కిషన్ ఆవేదన వ్యక్తం చేశాడు. కొన్ని పత్రికలలో ఈ స్థలానికి చెందిన విషయంపై పలు వార్త పత్రికలో ప్రచురితం కావడంతో భూమిని కబ్జా చేస్తున్న వ్యక్తులు ఒక సోషల్ వాట్సాప్ ద్వారా బూతులు తిడుతూ తోకల కిషన్ బెదిరిస్తున్నారని అతను వార్త పత్రికల విలేకరులకు తెలిపారు. ఈ విషయంపై మాజీ ఉపసర్పంచ్ తోకల కిషన్ మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ ఫిర్యాదును తీసుకోగా అట్టి ఫిర్యాదును దర్యాప్తు చేస్తానని దానిపై పూర్తి విచారణ చేసి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారనీ తోకల కిషన్ తెలిపారు. గ్రామ పంచాయతీకి చెందిన భూములో వేసిన రేకుల షెడ్డును గ్రామపంచాయతీ అధికారులు తీసి వేయని యెడల డి ఎల్ పి ఓ కి ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.

## మాగ్నెట్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

- **నృత్య ప్రదర్శనలతో అలరించిన చిన్నారులు.**




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** షాద్ నగర్ పట్టణ పరిధిలోని మాగ్నెట్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం రాత్రి హాజీపల్లి రోడ్ లోని గౌరీ గార్డెన్ లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు, విశిష్ట అతిథులు అధిక సంఖ్యలో హాజరై, చిన్నారుల ప్రతిభను ఆస్వాదించారు.కార్యక్రమంలో చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. రంగురంగుల వస్త్రధారణలో అందమైన ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులు, నాట్య కుశలతతో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రదర్శనల అనంతరం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కారిక్యులం డైరెక్టర్ వినోద్ కుమార్, ప్రిన్సిపాల్ ఆనంద్, వైస్ ప్రిన్సిపాల్ అసిఫ్, ఉపాధ్యాయ బృందంలోని సాహిదా, రేష్మ, మౌనిక, మంజుల, విక్రమ్, మల్లేష్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల సృజనాత్మకతను ప్రదర్శించేందుకు ఈ గ్రాడ్యుయేషన్ డే ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పిల్లల ప్రతిభకు, విద్యాబోధనలో మాగ్నెట్ స్కూల్ చేస్తున్న కృషికి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించిన పాఠశాల నిర్వాహకులకు ప్రతి ఒక్కరూ అభినందనలు తెలియజేశారు.

## రత్నయ్య మృతి బాధాకరం

- **అంత్యక్రియలకు ఆర్థిక సహాయం**
- **కాంగ్రెస్ నేత నాయిని వెంకట్ గౌడ్ (గజిని)**



**చట్టం, కొల్చారం :** కొల్చారం మండలం పోతాంశెట్టిపల్లి గ్రామానికి చెందిన మసాని రత్నయ్య నిన్న రాత్రి కన్ను మూశాడు. ఆ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలుపుతూ అంత్యక్రియల కోసం తనవంతుగా 5000 రూపాయలు అర్థక సహాయం రత్నయ్య కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డమీది నర్సింలు, కొమ్ముల యాదగౌడ్, చిట్యాల యాదయ్య, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, గౌరీ శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మోసంపూర్ గ్రామం లోని ఎస్ ఎస్ 3 ట్రాన్స్ఫార్మర్ 63 నుంచి ,100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించినందుకు ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావును ఆదివారం సాయంత్రం రైతులు శాలువాతో సన్మానించారు.తమ పంటలను కాపాడడానికి విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ఇప్పించినందుకు తాము రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం సహకారం అందిస్తున్న మీకు ఏ సమయంలోనైనా తాము మద్దతుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మంగలి పోచయ్య, నామాల రాజేందర్, సాకలి గోపాల్, M మురళి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

CHATTAM NEWS

@ChattamTV

సోమవారం
03.03.2025



# పరీక్షల్లో సమయం ఎంతో విలువైనది

**చట్టం / పరకాల;** త్వరలో బోర్డు పరీక్షలు మొదలు కాబోతున్నాయి. రెండు రాష్ట్రాల్లో కలిపి ఈ సంవత్సరం సుమారు 10 లక్షల మంది పదో తరగతి, 12 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. సమగ్రమైన ప్రణాళిక, సమయ నిర్వహణతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని విద్యా నిపుణులు,పాఠ్యపుస్తక రచయిత, సెర్ఫ్ సి.సి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్,మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు... బొజ్జ సురేశ్ చెబుతున్నారు. బోర్డు పరీక్షల మార్కులు ఉన్నత విద్యా అవకాశాలను నిర్ణయిస్తాయి. ప్రిపరేషన్ బాగుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. పరీక్షా హాల్లో సమయం సరిపోతుంది. అలాగే సరైన స్టడీ ప్లాన్, రివిజన్, మాక్ టెస్టులు రాయడం వల్ల బాగా గుర్తుంటాయి. టాపర్ల టిప్స్ అనుసరించడం, తప్పులు తగ్గించడం ఉత్తమ ఫలితాలకు దోహదం చేస్తాయి. పరీక్షలకు ఉన్న ఈ కొద్ది రోజుల్లో స్మార్ట్ వర్క్ ముఖ్యం అంటున్నారు.

**ప్లానింగ్ ముఖ్యం**

1. తప్పక చదవాల్సిన చాప్టర్లను గుర్తించండి. బోర్డు పరీక్షలలో ఎక్కువ స్కోరింగ్ టాపిక్స్ తెలుసు కోండి.
2. రోజువారీ టైమ్ టేబుల్ తయారు చేసుకోండి. ప్రతి రోజు చదవడానికి ఖచ్చితమైన సమయాన్ని కేటాయించండి.
3. చిన్న చిన్న లక్ష్యాలను నిర్ధారించుకోండి. కష్టమైన సబ్జెక్టుల్లో ఒక్కో రోజు ఒక హార్డ్ ఛాప్టర్, ఈజీ చాప్టర్ లేదా ముఖ్యమైన టాపిక్స్ పూర్తిచేయండి.
4. సమయం వృధా చేయొద్దు. మొబైల్, టీవీ వంటి దృష్టి మళ్లించే విషయాలను తగ్గించాలి.
5. కనీసం 68 గంటలు నిద్ర ముఖ్యం.

మంచి మార్కుల చిట్కాలు

6. సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోండి. ముఖ్యమైన పాయింట్లు, ఫార్ములాలు, డయాగ్రామ్స్ ఒక దగ్గర రాసుకోండి.
7. రివిజన్ చేయండి. ఒకే విషయాన్ని పదే పదే చదివితే మరచిపోయే ప్రసక్త లేదు.
8. పాత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయండి. గత 510 ఏళ్ల ప్రశ్నపత్రాలను రాసి ప్రాక్టీస్ చేయండి. అకడమిక్ పరీక్షల్లో ఇవే దాదాపుగా రిపీట్ అవుతుం టాయి.
9. పరీక్షల్లో టైమ్ మేనేజ్మెంట్ ముఖ్యం. మాక్ టెస్ట్ రాయడం ద్వారా లోటుపాట్లను అధిగమించవచ్చు.

సబ్జెక్టుకు ఒక వ్యూహం

10. మేథ్స్ రోజూ ప్రాక్టీస్ చేయాలి. రోజుకు కనీసం 1015 ముఖ్యమైన లెక్కలు సాల్వ్ చేయండి.
11. సైన్స్ విషయంలో ఫార్ములాలు, డయాగ్రామ్స్,ఈక్వేషన్స్, రియాక్షన్స్ ఒక దగ్గర రాసుకుని ప్రాక్టీసు చేయండి.
12. సోషల్ స్టడీస్లో డేట్స్, ఈవెంట్స్ ముఖ్యం. కథల మాదిరిగా చదివి అర్థం చేసుకోవడం ఉత్తమం.
13. ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టుల్లో వ్యాకరణం ప్రాక్టీస్ చేయండి. ముఖ్యమైన వ్యాకరణ నియమాలను రాసి చదవండి.
14. స్మార్ట్ స్టడీ మెథడ్స్ ఉపయోగించండి.

పరీక్ష రోజు....

15. తక్కువ ఒత్తిడితో చదవండి. కొండను ఎత్తు కుంటున్నట్లుగా కాకుండా ఆసక్తిగా చద వండి.
16. ఒత్తిడిని తగ్గించుకోవడానికి రోజుకు 10 నిమిషాలు ధ్యానం,యోగా, ప్రార్థన, వంటివి చేయండి.
17. ఆకుకూరలు,పండ్లు, డ్రైఫ్రూట్స్ వంటి పోషకాహారాన్ని పెంచండి. ఆరోగ్యకరమైన ఆహారంతీసుకోవడం ద్వారా మెదడు చురుకుగా ఉంటుంది.
18. పరీక్ష ముందు రోజు కొత్త విషయాలు చదవొద్దు. రివిజన్ మాత్రమే చేయాలి.
19. పరీక్ష రోజు ప్రశాంతంగా ఉండండి. సమయం కంటే ముందే పరీక్షహాల్ కు చేరుకోండి. ఇతరులు ఎలా చదివారు, ఎంత చదివారు అనే విషయాలపై చర్చ వద్దు. ప్రశాంతంగా ప్రశ్నపత్రం చదివి సమాధానాలు రాయండి.

**సమాధానాలు రాసేప్పుడు...**

1. ప్రశ్నను పూర్తిగా చదవండి. తొందరలో తప్పుగా అర్థం చేసుకోవద్దు. ముఖ్యంగా 'ఎక్స్ ప్లేయిన్, కంపేర్, డిస్క్రైబ్' వంటి పదాలు గమనించండి.
2. టైమ్ ప్లానింగ్ ముందే చేసు కోండి. చిన్న ప్రశ్నలకు తక్కువ సమయం, దీర్ఘ సమాధానాలకు ఎక్కువ సమయం పక్కాగా పాటించండి. బాగా వచ్చు కదా అని చిన్న ప్రశ్నకు ఎక్కువ సమయం తీసుకుని చివర్లో ఇబ్బంది పడొద్దు.
3. స్పష్టమైన, క్రమబద్ధమైన రాత ముఖ్యం. సమాధానాన్ని పాయింట్స్ గా రాయండి. ఎక్కువ పేరాలు అన్నట్లు కాకుండా లాజికల్ ఫ్లోలో ఉండేలా చూసుకోండి.
4. ముఖ్యమైన పాయింట్లకు అండర్ లైన్ చేయండి. ఆయా పదాలను హైలైట్ చేయడం వల్ల పరిశీలకుడు సమాధానం స్పష్టంగా చూడగలుగుతాడు.
5. తగిన డయాగ్రామ్స్, చార్ట్ లు వాడండి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, జాగ్రఫీ వంటి సబ్జెక్టులకు సరైన పటాలు, డయాగ్రామ్స్ గీయండి.
6. తప్పులు తగ్గించేందుకు స్పష్టమైన భాష వాడండి.



ఆపరిపక్వమైన పదజాలం, క్లిష్టమైన వ్యాకరణాన్ని ఉపయోగించవద్దు.

7. లెక్కలు, సైన్స్ లో స్టెప్ బై స్టెప్ ఆన్సర్ రాయండి. నేరుగా సమాధానం రాయకుండా, ప్రతి స్టెప్ చూపించి రాయడం వల్ల పూర్తి మార్కులు వస్తాయి.
8. మినిమమ్, మాగ్జిమమ్ లిమిట్స్ లో రాయండి. రెండు మార్కుల ప్రశ్నకు 10 లైన్లు రాయడం, 5 మార్కుల ప్రశ్నకు 3 లైన్లు రాయడం తప్పు. సరిపడే సమాచారం అందించండి.
9. చివర్లో సమాధానాలు చెక్ చేసుకోండి. తప్పులు సవరించుకునేందుకు చివరి 510 నిమిషాలు కేటాయించండి.
10. పేపర్ ను క్లీన్ గా ఉంచండి. అర్థం కాని రాత, ఎక్కువ సార్లు కొట్టివేతలు, స్క్రిబ్లింగ్ ఉండకుండా చూసుకోవాలి.

విద్యా నిపుణులు,పాఠ్యపుస్తక రచయిత, సెర్ఫ్ సి.సి ,కౌన్సిలింగ్ సైకాలజిస్ట్,మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు... **- బొజ్జ సురేశ్**

## సరూర్ నగర్ స్టేడియంలో సుమన్ తల్వార్ లెజెండరీ కప్



**చట్టం, ఎల్బీనగర్ :** సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రోజు సుమన్ తల్వార్ లెజెండరీ కప్2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్ విచ్చేయగా తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ఇండియన్ షాటు ఖాన్ కరాటే డు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కరాటే పోటీల్లో విజయదుందుభి మోగించిన న విద్యార్థులకు సినీ నటులు సుమన్ తల్వారి చేతుల మీదుగా ట్రోఫీలను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థినిలు మనోధైర్యాన్ని కోల్పోకుండా శారీరక దృఢత్వాన్ని కరాటే పెంపొందించుకోవడానికి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలని ఆయన సూచించారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తగిన గౌరవ మర్యాదలు అందించడంతో పాటువారి ఆశయ సాధనకు కృషి చేస్తూ వారికి చేదోడువాదోడుగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే రాజు, టోర్నమెంట్ డైరెక్టర్ షిహాన్ నరేందర్, ఎం నర్సింగ్ సన్ సాయి బ్లాక్ బెల్ట్, కే.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా కానుకలు అందజేసిన కార్పొరేటర్..






**చట్టం / పరకాల;** వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు స్థానిక కార్పొరేటర్ సుంకరి. మనీషా శివకుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి చల్లా కానుకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ బీ.అర్.యస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**షాద్ నగర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులు వేగవంతం**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** పేద విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో కళాశాల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దాతల సహకారంతో చేపట్టిన ఈ నిర్మాణంలో సోమవారం స్లాబ్ పనులను ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు. ప్రతి పేద విద్యార్థికి విద్యను అందుబాటులోకి తేవడం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది" అని అన్నారు. రాజకీయ భేదాలను పక్కన పెట్టి అందరి సహకారంతో కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న కృత నిశ్చయంతో పని చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, కొంకల చెన్నయ్య, చల్లా శ్రీకాంత్ రెడ్డి, రఘు, విశ్వం, దంగు శ్రీనివాస్ యాదవ్, మాధవులు, దిలీప్ లింగారెడ్డి, గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్చరల్ ఫెస్ట్

**ఆకట్టుకున్న తెలంగాణ-కేరళ రాష్ట్రాల సాంస్కృతిక కార్యక్రమాలు**

**చట్టం /హనుమకొండ;** చారిత్రక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో వరంగల్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ కేరళ రాష్ట్రాలకు సంబంధించిన కళారూపాల సంస్కృతిక ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నెహ్రూ యువ కేంద్ర, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం , భిన్నత్వం లో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆదివారం చారిత్రక వేయి స్తంభాల గుడి ప్రాంగణంలో కేరళ మరియు తెలంగాణ జానపద సాంస్కృతిక ఉత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్ గా కూరపాటి హాస్పిటల్స్, లయన్స్ ఇంటర్నేషనల్ 320f, అభయ హాస్పిటల్స్, ముక్తి లేజర్ ఫైల్స్ క్లినిక్ వారు సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రానికి చెందిన కళా రూపాలైన కొల్కలి, ముటీపాటు, తిరువతిర, సాంప్రదాయ జానపద కళలను నృత్య రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కళారూపాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అదేవిధంగా తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన బతుకమ్మ, బోనాల విశిష్టతను తెలియజేస్తూ




యువతులు ప్రదర్శనలు ఇచ్చారు. జన్ను భరత్ మరియు భాస్కర్ సారథ్యంలో ప్రదర్శించిన డప్పు కళారూపాలు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుండి బతుకమ్మ, పింగిలి మహిళా డిగ్రీ కళాశాల నుండి బోనాలు పోతురాజు, వాగ్దేవి కాలేజీ హనుమకొండ అమ్మవారు ప్రదర్శన, కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల కోలాట ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లారెడ్డి, కూరపాటి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కూరపాటి రమేష్, అభయ్ హాస్పిటల్ డాక్టర్ గౌతమ్, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, వరంగల్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ల చేతుల మీదుగా కళాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

## కళాశాల నిర్మాణం చరిత్రలో నిలిచే మహాకార్యం

**రూ. 50 వేల విరాళం అందజేసిన కాంగ్రెస్ యువ నేత జెట్ట మహేందర్**

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి :** షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి కాంగ్రెస్ యువ నేత జెట్ట మహేందర్ రూ. 50,000 విరాళంగా అందించారు. ఎమ్మెల్యే శంకరన్న పిలుపుతో కళాశాల నిర్మాణంలో సమాజం భాగస్వామ్యం అవసరమని ప్రతిపాదించారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ కళాశాల నిర్మాణం ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఎమ్మెల్యే శంకరన్న కృషి, మధ్యాహ్న భోజన కార్యక్రమం పేద విద్యార్థులకు ఆధారంగా నిలుస్తుంది. ఈ కళాశాల నిర్మాణం చరిత్రలో నిలిచే మహాకార్యంగా గుర్తించబడుతుంది.



## యోగ అందరికీ అవసరం




**భూపాల్ పల్లి చట్టం ప్రతినిధి :** బండారి అష్టాంగా యోగ శిక్షణ సమితి ఆధ్వర్యంలో యోగా గురూజీ బండారి మొగిలి సమక్షంలో ప్రత్యేకమైన యోగా శిక్షణ కార్యక్రమాలు కాకతీయ యూనివర్సిటీ లో ఏర్పాటు చేయడం జరిగింది. యోగనిర్వాహకుడు బండారి మొగులయ్య గురూజీ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం వైద్య ఆరోగ్యశాఖలో రిటైర్ అయిన తర్వాత ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాలు యూనివర్సిటీ ప్రాంతంలో వేలాది మందికి ఉచిత శిక్షణ శిబిరం ద్వారా ఆరోగ్యవంతు లను చేయడం జరిగిందని అందరికీ ఆరోగ్యం అనే కాన్సెప్ట్ తో ఈ శిక్షణ శిబిరాలు ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరైనా యోగాలో అభ్యసనం చేయాలనుకుంటే యూనివర్సిటీ ప్రాంతానికి ఉదయం 5 గంటలకు వచ్చి శిక్షణ శిబిరంలో ఉచితంగా శిక్షణ తీసుకోగలరు తెలిపారు. ప్రతీ ఒక్కరు యోగా కార్యక్రమంలో పాల్గొని యోగా విద్య నేర్చు కోవాలని అన్నారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం..

**చట్టం శంషాబాద్ :** శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో నిర్వహించిన 8వ బొడ్రాయి వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్, నర్కుడ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్దులు, స్థానిక నాయకులు ఎలాగని నగేష్ గౌడ్, హిరేకర్ శివాజీ, మెండే కుమార్, గజ్జుల వెంకటేష్, నీరటి వీరేష్, మెడిబాయ్ శ్రీనివాస్, బీవీజీ శివ, శ్రీనివాస్ నాయక్, ఆనంద్, కరుణాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా..



**చట్టం /పరకాల ;** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరకాల మండలం పోచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ కోరె రజిత రమేష్ గార్ల కుమార్తె అంజలి రాజ్ కుమార్ వివాహ వేడుకలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చట్టం గంగారం:** గంగారం మండలం కోమట్ల గూడెం Z p p h s ఉన్నతపాఠశాలలో 2011 2012లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.13 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు.




## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ...

**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రాని శ్రీ సద్గురు బండ అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో మాజీ ఎంపీటీసీ సభ్యులు కుల్కర్ణి శ్రీధర్ రావు కూతురు వివాహానికి జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంత్ సిందే హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలుతెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు బిచ్కుంద మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరావు దేశాయ్ మాజీ జెడ్పిటిసి ఎన్ రాజు, సొసైటీ వైస్ చైర్మన్ యాదవ్ రావు, సర్పంచ్ అరుణ్ కుమార్, కథగావ్ హనుమాన్లు, ఆవారా శీను, అశోక్ బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## శంకరజ్యోతికి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పిహెచ్ డీ పట్టా



**చట్టం /పరకాల;** హన్మకొండ జిల్లాలోని దామెర మండలంలోని కోగిలివాయి గ్రామానికి చెందిన జి.సరోజన అదిరెడ్డి దంపతులకు 3వ పుత్రుడు ఐన గట్ల అనిల్ రెడ్డి సతీమణి శంకరజ్యోతికి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పిహెచ్ డీ పట్టా లభించింది. ఖమ్మం జిల్లాలోని ట్రైబల్ గురుకులం డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న శంకరజ్యోతికి గణితంలో A STUDY ON REGULAR DOMINATION IN LITACT GRAPHS అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి పట్టా లభించింది.. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో తన విద్యను అభ్యసించినారు.గణితంలో ఇబ్బందులు పడే వారికి సులభంగా అర్థమయ్యే విధముగా ఉండేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పిహెచ్ డీ పూర్తి చేసినట్లు శంకరజ్యోతి తెలిపారు..తనకి సహాయ సహకారాలు అందించిన ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగంలోని ప్రొఫెసర్స్ కి,అలాగే అమ్మ, నాన్న పద్మావతి సోమిరెడ్డి మరియు కుటుంబ సభ్యులకు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ



**చట్టం / పరకాల ;** పరకాల మున్సిపల్ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతి గౌడ్ దంపతుల కుమారుడు ఆల్ ఇండియా ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినవ్ గౌడ్అంకిత వివాహ మహోత్సవం కరీంనగర్ లో జరగగా వేడుకకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణహాజరై నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ గొర్రె స్రవంతి రాజు,నల్లెల జ్యోతి అనిల్ కుమార్, అడప రాము, పసుల లావణ్య రమేష్, శనిగరపు రజని నవీన్, బండి రాణి సదానంద గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ, నాయకులు మునుగంటి విష్ణువర్ధన్ ఉడత సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**చట్టం )పరకాల ;** పరకాల 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి కుమారుడు మార్క అభినయ్ గౌడ్ వివాహ వేడుకలో పరకాల మాజీ ఏఎంసి చైర్మన్ బండి సారంగపాణి, శ్రీ కుంకుమేశ్వర,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంగిలి వీరేష్ రావు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో తల్లి, మూడు నెలల కూతురు దుర్మరణం




**చట్టం అమరావతి :** ఏపీలోని అనంతపురం జిల్లా కూడేరు మండలం కమ్మూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లితో పాటు చిన్నారి మృతి చెందింది. అతి వేగంగా వచ్చిన కారు , ఆటో ను ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో ఉన్న ఇద్దరు మృతి చెందగా మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి . ప్రమాదంలో తల్లి సరస్వతి సహా మూడు నెలల కుమార్తె విద్యశ్రీ మృతి చెందింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

## నెక్లెస్ రోడ్‌లో ఉత్సాహంగా ఎల్లో రిబ్బన్ రన్



**చట్టం ఖైరతాబాద్ :** మహిళల్లో వచ్చే ఎండోమెట్రియాసిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ది ఎండోమెట్రియాసిస్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్ వద్ద 3కే, 5కే, 10కే విభాగాల్లో ఎల్లో రిబ్బన్ రన్ నిర్వహించారు. ఈ రన్‌ను సామాజికవేత్త, సినీనటి డాక్టర్ సాయి కామాక్షి భాస్కర్ల, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ విమ్మి బింద్రాతో కలిసి ప్రారంభించారు.ముఖ్య అతిథిగా హాజరైన సీఐడీ, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీపీ షీకా గోయెల్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రన్‌లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువతీయువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జీఎస్ఐ 175వ వార్షికోత్సవం వేడుకలు..



**చట్టం మన్సురాబాద్:** భారతీయ భూ వైజ్ఞానిక సర్వే సంస్థ (జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా GSI) ప్రారంభించి 175 సంవత్సరంలో అడుగుపెట్టింది. ఈ సందర్భంగా జీఎస్ఐ, జీఎస్ఐటీఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సంజీవయ్య చిల్డ్రన్ పార్క్ వద్ద వాక్‌థాన్‌ను ఘనంగా నిర్వహించారు. దేశాభివృద్ధికి 175 సంవత్సరాల నుంచి జీఎస్ఐ చేస్తున్న సేవలు.. వాకింగ్ వలన కలిగే శారీరిక, మానసిక లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.దక్షిణ భారత దేశంలో గత 175 సంవత్సరాలుగా జీఎస్ఐ కార్యాలయం నిర్వహించిన రూపొందించిన సావనీర్ ను జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఎస్‌డీ పట్నాజే ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శిలలు, శిలాజ ఇంధనాలు, శిలాజాల నమూనాలను స్టాళ్లలో ప్రదర్శించారు. జీఎస్ఐ సంస్థ 175 సంవత్సరాల నుంచి దేశానికి చేసిన అద్భుతమైన సేవకు ప్రతీకగా 175 త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగరవేశారు. వాక్తాన్ కార్యక్రమాన్ని సంజీవయ్య చిల్డ్రన్స్ పార్క్ నుంచి ప్రారంభమై నెక్లెస్ రోడ్డు మీదుగా స్ఫూర్తి స్థల్‌కు చేరుకొని అటు నుంచి తిరిగి సంజీవయ్య చిల్డ్రన్స్ పార్క్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జీఎస్ఐ ఉన్నతాధికారులు, సిబ్బంది, వివిధ సంస్థల విద్యార్థులు, విద్యావేత్తలు, జియో సైంటిస్టులు పాల్గొన్నారు.

## సారీ రాజన్న నా మీద కోపం.. నీ మీద తీసిండ్రూ : కేటీఆర్



**చట్టం సిరిసిల్ల :** మీకే కాదు ఎవరికి అన్యాయం జరిగినా కాపాడుకుంటామని.. నామీద కోపంతో సిరిసిల్ల కలెక్టర్ నిన్ను అరెస్ట్ చేసి జైలుకు పంపిండు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రైతు రాజిరెడ్డితో అన్నారు. ఈ మేరకు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో ఇటీవల అక్రమ కేసుతో జైలుకు వెళ్లి వచ్చిన రైతు రాజిరెడ్డిని కేటీఆర్ పరామర్శించారు.ఈ సందర్భంగా రైతు రాజిరెడ్డితో మాట్లాడారు. కేసీఆర్ కూడా కక్ష సాధింపు రాజకీయాలు చేయాలి అనుకుంటే వీళ్ళు ఎవరైనా మిగిలే వాళ్ళు కాదు కదా అన్నారు. బాధపడుకుర్రి.. భయపడకుర్రి.. ఎవ్వలకేమైనా ఇదే రకంగా కాపాడుకుంటా.. అండగా ఉండి ఆదుకుంటానని భరోసానిచ్చారు కేటీఆర్. గరీబోళ్లకు కులం మతం ఉండదు.. నీకు నిజంగా అసైన్డ్ భూమి ఉంటే ఉండనీ.. ఎందుకు ఉండొద్దు. అసైన్డ్ భూమి అనేదే పేదలకు ఇచ్చేది కదా అని కేటీఆర్ పేర్కొన్నారు.10 ఏళ్ల కేసీఆర్ పాలనలో మేము కక్షలు చేయలే.. మేమే కక్షపూరితంగా వ్యవహరిస్తే వాళ్ళు ఉండేవాళ్ళ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్. కేసీఆర్ మన ప్రభుత్వ పాలనలో.. మన పని మనం చేసుకుంటూ.. ప్రజలకు అండగా ఉండమన్నారు. కాంగ్రెసోళ్లు వచ్చినా, బీజేపోళ్లు వచ్చినా వాళ్లకు లాభం చేసినం కానీ నష్టం చేయలేదని కేటీఆర్ తెలిపారు. ఒక పేదోడు బతుకుదెరువు కోసం టీ స్టాల్ పెట్టుకుంటే దాన్ని కూడా తీసేసిన దరిద్ర ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని కేటీఆర్ మండిపడ్డారు. మళ్లా మంచి రోజులు వస్తాయనీ ఇప్పుడు, అప్పుడు మీకు అండగా నేనే ఉంటానని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం ఉన్న చెప్పండి.. అండగా ఉంటానని భరోసానిచ్చారు. అంతకుముందు రాజిరెడ్డి కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు సైతం ధైర్యం చెప్పారు. కేటీఆర్ వెంట న్యాప్ క్యాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మండల అధ్యక్షుడు రాజన్న, మాజీ జడ్పీటీసీ అంతయ్య, మాట్ల మధు, విజేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్ గౌడ్ కోడూరి భాస్కర్ గౌడ్, పార్టీ నాయకులు ఉన్నారు.

## సీనరేజ్ చార్జీలు చెల్లించారా



**హైదరాబాద్ :** జిల్లాలోని నీలిరంగు గ్రానైట్ క్వారీ లకు సంబంధించి వాణిజ్య పన్నుల శాఖ పన్నులు చెల్లింపు అంశమై సెక్షన్ 70 కింద సమన్లు జారీ చేసింది. 2023 నుంచి ఇప్పటివరకూ ప్రభుత్వానికి పన్నుల రూపంలో సీనరేజ్ చార్జీలు చెల్లించారా? లేదా? అని ప్రస్తావించింది. ఎంతమేర చెల్లించారు.. ఎంత బకాయి ఉందన్న వివరాలను ఈ నెల 6వ తేదీలోగా నరసన్నపేటలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని సమన్లలో పేర్కొంది. కాగా తాము ఎప్పటికప్పుడు సీనరేస్ చార్జీలు చెల్లిస్తున్నా.. సమన్లు రావడంతో క్వారీ యజమానులు కలవరపడుతున్నారు.జిల్లాలోని ప్రస్తుతం 105 గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో నీలిరంగు గ్రానైట్ పరిశ్రమ నిర్వహణ.. యాజమాన్యాలకు గుదిబండగా మారింది. గతంలో క్యూబిక్ మీటర్‌కు సీనరేజ్ చార్జీ రూ.2,500 ఉండేది. గ్యాంగ్‌సా బ్లాకుకు రూ.3,500 ఉండేది. వైసీపీ హయాంలో ఈ సీనరేస్ చార్జీలకు అదనంగా 65శాతం కన్సరడై జేషన్, మెరిట్ ఫండ్స్ పేరిట పెంచేశారు. అలాగే సీఎఫ్‌వో, సీఎఫ్ఈ పర్యావరణ అనుమతులంటూ హెక్టార్‌కు రూ.75వేల వరకు పెంచుతూ గ్రానైట్ క్వారీలపై అదనపు భారం మోపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో(2014 2019 మధ్య) హెక్టార్‌కు రూ.500 ఉండగా.. వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల వరకూ పెంచడం క్వారీ యాజమాన్యాలకు తలకుమించిన భారమైంది. అలాగే గత ఐదేళ్లూ గ్రానైట్ క్వారీలకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ వేలం పేరిట అనేక ఇబ్బందులకు గురిచేశారు. దరఖాస్తుదారుడు కొత్త క్వారీలకు సంబంధించి పొందుపరిచిన జియో కోఆర్డినేట్స్ ఆధారంగా సర్వేలు చేయకుండానే గనులశాఖ అధికారులు ఆక్షన్ వేయడం పరిపాటిగా మారింది. అనుకూలమైన వారికి ఆక్షన్లు పేరిట అనుమతులు మంజూరు చేయడం వారి వంతైంది. కాగా.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైనా.. క్వారీలకు సంబంధించి ఆక్షన్(వేలం) విధానం అమలుపై స్పష్టత ఇవ్వడం లేదు. ఆక్షన్ అమలు చేస్తారా? లేదంటే టీడీపీ ప్రభుత్వ హయాంలో మాదిరి అప్లికేషన్ విధానం అమలు చేస్తారనేది తేల్చడం లేదని క్వారీ యాజమానులు పేర్కొంటున్నారు. తాజాగా పన్నుల చెల్లింపు అంశంపై వాణిజ్య పన్నులశాఖ సమన్లు జారీ చేయడంతో మరింత ఆందోళన చెందుతున్నారు.

## కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం : కేటీఆర్



**చట్టం రాజన్న సిరిసిల్ల :** కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా కేటీఆర్ దేవునిగుట్ట తండాలో రైతులను కలిశారు. ఈ సందర్భంగా సాగునీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను కేటీఆర్‌కు రైతులు వివరించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకువచ్చి మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే దేవునిగుట్ట తండాలోని రైతులు వ్యవసాయం చేసేవారు. కేసీఆర్ మీద ఉన్న కోపం, ద్వేషంతో మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించడంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. సిరిసిల్ల ప్రాంతంలోని చాలామంది రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వరం నీళ్లు రాక తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లోనూ వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని కేటీఆర్ పేర్కొన్నారు.ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వవచ్చు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు మందు వేసవిలో ఎర్రటి ఎండల్లో కూడా సిరిసిల్ల జిల్లాలోని అప్పర్ మానేరు ముత్తడి దుంకింది. మిడ్ మానేరు, అప్పర్ మానేరు నింపడంతో ఎర్రటి ఎండల్లో కూడా వాగులు చెరువులను నింపి రైతులను కాపాడుకున్నం. సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. చూస్తూ ఊరుకోం. 48 గంటల్లో నీళ్లను వదిలి పెట్టకపోతే మంత్రి ఛాంబర్ ముందట ధర్నా చేస్తాం. ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్ మీద కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి కానీ రైతులను గోస పెట్టొద్దు. ఇప్పటికే 450 మంది రైతులను రేవంత్ రెడ్డి పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతుబంధును కూడా వేయడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు నీళ్లు ఇచ్చే తెలివి లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయి.. నిధులేమో ఢిల్లీకి పోతున్నాయి.. నియామకాలు ఏమో గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడుకోవడానికి వెంటనే నీళ్లను విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ప్రస్తుతం మిడ్ మానేరులో 16 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఒక్క టీఎంసీ నీళ్లను మల్కపేట రిజర్వాయర్‌కు వదిలిపెట్టాలని కోరుతున్నాము. తాగునీటి అవసరాలకు మూడు టీఎంసీలు మాత్రమే కావాలి. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాదు. ఇంకా 13 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరులో ఉంటాయి. రైతులకు నీళ్లు విడుదల చేయకపోతే అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తాం. రైతులు గుండె ధైర్యంతో ఉండి వ్యవసాయాన్ని కొనసాగించాలని కేటీఆర్ సూచించారు.

## వీకెండ్‌లో జోరందుకుంటున్న భూ ఆక్రమణలు.. చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



**చట్టం దుండిగల్:** వారాంతపు సెలవు దినాల్లో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. పని దినాల్లోనే రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకుంటున్న అక్రమార్కులు.. వారాంతం రాగానే ప్రభుత్వ భూములను ఆక్రమించేస్తున్నారు. శనివారం సాయంత్రం నిర్మాణాలు మొదలుపెట్టి ఆదివారం సాయంత్రం వరకు నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. రాత్రికి రాత్రి ఏకంగా నిర్మాణాలకు రంగులు వేసి.. అందులోకి మనుషలను నింపుతున్నారు. గత కొంతకాలంగా ఈ తతంగం నిరాఘాటంగా కొనసాగుతోంది. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టిలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ దుండిగల్ మండలం బౌరంపేటలోని ఇందిరమ్మ కాలనీ పక్కనున్న ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 576లో అప్పుడెప్పుడో 15 ఏండ్ల క్రితం ఇచ్చిన ఇందిరమ్మ పట్టాలను పంపిణీ చేసింది. వీటిని అడ్డుపెట్టుకున్న కొందరు వ్యక్తులు సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ పట్టాలను సృష్టించి వాటి ఆధారంగా సర్వే నెంబర్ 578,580లో నోటరీ చేసి ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మలిచి విక్రయాలు చేపడుతున్నారు. ఇలా భూ అక్రమార్కులు తమ దందాను ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకోవడం.. శని, ఆదివారాల్లో గదులు నిర్మించి పూర్తి చేయడం, అనంతరం వాటిని రూ.1520 లక్షలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వాస్తవానికి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు సంబంధించి ఆరు నెలల్లోగా ఇండ్లు నిర్మించుకోకపోతే ఆటోమేటిక్ గా పట్టా రద్దు అవుతుంది. కానీ ఇక్కడ మాత్రం అవే పట్టాలకు నకిలీ పట్టాలు సృష్టించి ఏళ్ల తరబడి చలామణిలోకి తెస్తూ కొందరు భూకబ్జాదారులు అక్రమాలకు పాల్పడుతుండగా అడ్డుకోవలసిన అధికారులు మాత్రం వారిచ్చే అమ్యామ్యాలకు ఆశపడి చోద్యం చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా బౌరంపేట ఇందిరమ్మ ఇండ్ల సమీపంలోని ప్రభుత్వ భూమిలో గత రెండు, మూడు రోజులుగా కొందరు వ్యక్తులు నిర్మాణాలు చేపడుతుండగా ఫోటోలు తీశాడని నేపంతో ఓ వ్యక్తిని శనివారం రాత్రి చితకబాదినట్లు తెలుస్తుంది. ఇలా గత కొన్ని సంవత్సరాలుగా ఒక మాఫియాగా ఏర్పడిన భూబకాసురులు ఎకరాల కొద్దీ ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయాలు చూస్తుంటే అధికారులు ఎందుకు ఊరుకుంటున్నారో అర్థం కావడంలేదని స్థానికుల పేర్కొంటున్నారు. తమ కబ్జాలకు అడ్డుపడుతున్న వారిపై దాడులకు తెగపడుతూ ఉంటే అధికారులు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు. అదే సమయంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలను పరిశీలించి, కబ్జాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రియురాలి తల్లిపై దాడి చేసిన ప్రియుడు.. గొంతు పిసికి చంపేందుకు యత్నం



**చట్టం కరీంనగర్ :** తమ ప్రేమకు అడొస్తుందనే కారణంగా ప్రియురాలి తల్లిపై ప్రియుడు అత్యంత దారుణంగా దాడి చేశాడు. ఆమెను గొంతు పిసికి చంపేందుకు యత్నించాడు. ఈ ఘటన కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లిలో వెలుగు చూసింది. సుద్దాలపల్లి గ్రామానికి చెందిన దూట రాజ్‌కుమార్, జాడి సుష్మిత అనే యువతితో కొంతకాలంగా ప్రేమలో ఉన్నారు. ఇది గమనించి కూతురు సుష్మితను తల్లి మందలించింది. పక్షవాతంతో మంచం పట్టిన తండ్రి పరిస్థితి వివరించి కూతురు మనసు మార్చింది తల్లి. ఈ క్రమంలో తమ ప్రేమకు అడ్డు వస్తుందనే కారణంతో ఎలాగైనా తనను చంపాలనే కసితో బహిరంగంగానే ప్రియురాలి తల్లిని తీవ్రంగా కొట్టి గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశాడు రాజ్‌కుమార్.అప్రమత్తమైన స్థానికులు.. సుష్మిత ఇంటికి చేరుకుని రాజ్‌కుమార్‌ను అడ్డుకున్నారు. అప్పటికే సుష్మిత తల్లికి ఊపిరాడటం లేదు.. ఆమెకు తీవ్ర రక్తస్రావం జరిగింది. మొత్తానికి బాధితురాలు ప్రాణాలతో బయటపడింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. రాజ్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

## ఏపీలో సీనియర్ ఐపీఎస్ సునీల్‌కుమార్ సస్పెన్షన్




**చట్టం అమరావతి :** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ , సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్‌కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ చేసింది. సునీల్‌కుమార్‌పై వచ్చిన అభియోగాలు, ఆరోపణలపై రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా నేతృత్వంలో విచారించిన ప్రభుత్వం సునీల్‌కుమార్‌పై వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.2020 నుంచి 2024 మధ్య అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారని ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా సర్వీస్ నిబంధనలు ఉల్లంఘించి విదేశాలకు వెళ్లినందుకు ఈ చర్యలు తీసుకుంది. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో సునీల్ కుమార్ సీఐడీ డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. ఆ సమయంలో రఘురామ కృష్ణంరాజును అరెస్టు చేశారు. విచారణ పేరిట అధికారులు తనను కొట్టారని, హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ రఘురామ ఫిర్యాదు చేశారు.

## అధికారుల నిర్లక్ష్యం.. నిమ్స్‌లో మూలానపడ్డ బ్యాటరీ వాహనాలు




**చట్టం ఖైరతాబాద్ :** నిమ్స్ అంటేనే పేద, మధ్యతరగతి ప్రజలకు స్వస్థత చేకూర్చే వైద్యశాలగా గుర్తింపు ఉంది. నిత్యం సుమారు 3 వేల మంది రోగులు వివిధ రకాల చికిత్సల కోసం వస్తుంటారు. ఔట్ పేషెంట్ వార్డు, మిలీనియం, స్పెషాలిటీ, ఎమర్జెన్సీ బ్లాకులకు వచ్చే రోగులకు ఎక్స్‌రే, సీటీ, ఎంఆర్ఐ స్కాన్, ఇతర పరీక్షల కోసం వారి సహాయకులతో కలిసి వివిధ బ్లాకులకు తిరగాల్సి ఉంటుంది. రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పలు స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, ప్రజాప్రతినిధులు తమ వంతు సామాజిక బాధ్యతగా లక్షలాది రూపాయలు వెచ్చించి బ్యాటరీ వాహనాలను నిమ్స్‌కు సమకూర్చారు. మొట్టమొదటిగా యూనియన్ బ్యాంకు వారు నాలుగు, మరో ప్రైవేట్ బ్యాంకు రెండు, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మూడు బ్యాటరీ వాహనాలను నిమ్స్‌కు అందజేశారు. అయితే వాటిని ఎప్పకప్పుడు మెయింటెనెన్స్ జరగాలి. ఆ బాధ్యత మొత్తం నిమ్స్ యాజమాన్యానిదే. కానీ కొంతకాలం పలు వాహనాలు నిర్వహణ లేక మూలాన పడినట్లు తెలుస్తోంది. క్యాంటీన్ పక్కనే నిరూపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఉన్న రెండు, మూడు వాహనాలతోనే వెల్లదీస్తున్నారని, దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. నిర్వహణ చూసే సంస్థకు సంబంధించిన వారు అవసరం ఉన్నప్పుడు రాకపోవడం వల్లే వాటిని పక్కన పెట్టాల్సి వచ్చిందని పరిపాలన విభాగానికి చెందిన ఓ అధికారి తెలిపారు. ఇప్పటికైనా అన్ని వాహనాలను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని రోగులు, వారి సహాయకులు కోరుతున్నారు.

## ఇప్పటికే అప్పుల పాలయ్యాం.. ట్రాఫిక్ పోలీసులకు స్ట్రీట్ వెండర్స్ మొర



**చట్టం అడ్డగుట్ట, :** నాలుగు నెలలుగా వ్యాపారాలు లేక ఆర్థిక భారాన్ని మోస్తున్నాం.. అప్పులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాము.. కనీసం ముస్లింల పవిత్ర పండుగైనా రంజాన్ మాసంలోనైనా మమ్మల్ని వీధి వ్యాపారాలు నిర్వహించుకోనివ్వండని లాలాగూడ స్ట్రీట్ వెండర్స్ చిలకలగూడ ట్రాఫిక్ పోలీసులకు మొరపెట్టుకుంటున్నారు. రంజాన్ నెల ప్రారంభమైన నేపథ్యంలో ఆదివారం లాలాగూడ న్యూ బ్రిడ్జి వద్ద స్ట్రీట్ వెండర్స్ పండ్ల వ్యాపారాలను ఏర్పాటు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న చిలకలగూడ ట్రాఫిక్, ఆర్పీఎఫ్ పోలీసులు అక్కడికి చేరుకొని వెంటనే చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న బండ్లను తొలగించడం జరిగింది. దీంతో స్ట్రీట్ వెండర్స్ తమకు రంజాన్ నెలలోనైనా వ్యాపారాలను నిర్వహించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని ట్రాఫిక్ పోలీసులను కోరడం జరిగింది. అయినా కూడా పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా బండ్లను పూర్తిగా తొలగించారు. దీంతో తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు.సుమారుగా 20 సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో వ్యాపారాలను నిర్వహించుకుంటున్నామని, 100 కుటుంబాల వరకు ఈ వ్యాపారాలపైనే ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్నాయని వారు తెలిపారు. ఉన్నట్టుండి పోలీసులు కొత్త విధానాలతో తమకు వ్యాపారాలు నిర్వహించకుండా ఆటంకాలు ప్రశ్నించడం ఏమాత్రం సబబు కాదని వారు సందర్భంగా తెలియజేశారు. రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని వీధి వ్యాపారులందరూ సుమారు రూ. 20 లక్షల వరకు పండ్లను కొనుగోలు చేసి తీసుకొచ్చామని, వ్యాపారాలు నిర్వహించుకోకుంటే తమకు మనుగడ కష్టమవుతుందని వారి సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని ఇతర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు నిర్వహించుకుంటున్న లాలాగూడలో మాత్రం పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఉన్నారు. ఇప్పటికైనా పోలీసులు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యాపారాలు నిర్వహించుకునేలా సహకరించాలని వారు కోరారు.పోలీసులు మా కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకోవాలి వీధి వ్యాపారమే జీవనోపాధిగా తాము 20 సంవత్సరాలుగా కుటుంబాలను పోషిస్తున్నాము. ఇప్పుడు ఉన్నట్టుండి తమకు కొత్త నిబంధనలతో వ్యాపారాలను నిర్వహించుకోకుండా చేయడం సరికాదు. కుటుంబ పోషణ కష్టమై ఇప్పటికే చాలావరకు అప్పులు చేయడం జరిగింది. ఇకనైనా చిలకల గూడ ట్రాఫిక్ పోలీసులు తమ పరిస్థితులను అర్థం చేసుకొని వ్యాపారాలను నిర్వహించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని కోరుతున్నాము.

## పెంపుడు పిల్లి మృతి.. మనస్తాపంతో మహిళ ఆత్మహత్య



**లక్నో:** పెంపుడు పిల్లి మరణించింది. దీంతో దాని యాజమానురాలు తీవ్ర మనస్తాపం చెందింది. రెండు రోజుల పాటు పిల్లి మృతదేహంతో గడిపింది. చివరకు ఆత్మహత్య చేసుకుని మరణించింది. (Cat Dies, Woman suicide) ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హసన్‌పూర్ ప్రాంతంలో నివసించే 32 ఏళ్ల పూజకు ఎనిమిదేళ్ల కిందట ఢిల్లీకి చెందిన వ్యక్తితో వివాహమైంది. రెండేళ్ల తర్వాత భార్యాభర్తలు విడిపోయారు. దీంతో నాటి నుంచి తల్లి గజ్రా దేవి ఇంట్లో ఆమె నివసిస్తున్నది.కాగా, ఒంటరితనం నేపథ్యంలో ఒక పిల్లిని పూజా పెంచింది. అయితే ఫిబ్రవరి 25న అది చనిపోయింది. ఆ పిల్లి మృతదేహాన్ని పూడ్చిపెట్టాలని ఆమె తల్లి చెప్పింది. అయితే తన పెంపుడు పిల్లి బతుకుతుందని పూజా వాదించింది. రెండు రోజుల పాటు పిల్లి మృతదేహంతో ఆమె గడిపింది.మరోవైపు పెంపుడు పిల్లి మరణంతో తీవ్ర మనస్తాపం చెందిన పూజా, మార్చి 1న రాత్రి వేళ గది లోపల నుంచి డోర్ లాక్ చేసుకున్నది. సీలింగ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అక్కడి నేలపై చనిపోయిన పిల్లి మృతదేహం ఉంది. ఇది చూసిన ఆమె తల్లి ఏడ్వటంతో స్థానికులు అక్కడకు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# త్రవ్వేయ్...తరలించేయ్..

- రెచ్చిపోతున్న మట్టి మాఫియా.
- ఏజెన్సీ లో మట్టి దర్జాగా ఆప్లాండ్ లోకి.
- లారీల్లో తరలిస్తూ అక్రమ రవాణా.
- అధికారులు కళ్లుగప్పి కొన్ని రోజులుగా రాత్రి పగలు త్రవ్వకాలు.

**చట్టం, జీలుగుమిల్లి :** ఏజెన్సీ లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది.అధికారుల కళ్లుగప్పి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమార్కులు మట్టిని తరలించేస్తున్నారు. ఏకంగా లారీ టిప్పర్లతో దర్జాగా మట్టిని మండలాలు దాటించేస్తున్నారు. కాలువగట్టులు,ప్రభుత్వ భూములు,అని తేడాలేకుండా తవ్వకాలు చేస్తున్నారు. జీలుగుమిల్లి మండలం భీమలవారిగూడెం సమీపంలో ఉన్న చింతలపూడి ఎత్తిపోతల కాలువ గట్టు ఆనుకొని చేస్తున్న అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతం నుండి మట్టిని అప్లాండ్ ప్రాంతమైన జంగారెడ్డిగూడెం, తాడువాయి, వేగవరం, జల్లేరు గ్రామాల్లో అధిక రేట్లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అయితే ఈ వ్యవహారం మొత్తం సంబంధిత అధికారులకు తెలుసా అంటే?వాళ్లకు తెలియకుండా జరుగుతుందా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

**సిరులు కురిపిస్తున్న మట్టి**

జంగారెడ్డిగూడెం మండలం మొత్తం రియల్ ఎస్టేట్ గా మారడంతో నిర్మాణ రంగం అభివృద్ధి చెందుతోంది. పెద్ద భవంతులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు వెలుస్తున్నాయి. వీటి నిర్మాణానికి పెద్ద ఎత్తున మట్టి అవసరం కావడం మాఫియాకు సిరులు కురిపిస్తున్నది. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడంతో వ్యవసాయ పొలాలు ప్లాట్లుగా మారుతు న్నాయి. వాటిని చదును చేసేందుకు, గుంతలను పూడ్చేందుకు పెద్ద ఎత్తున మట్టి అవసరం కావడంతో మట్టి మాఫియాకు ఏడాది పొడవునా గిరాకీ పెరుగు తూనే ఉంది. ఇదే అదనుగా అక్రమార్కులు ఏజెన్సీ జీలుగుమిల్లి మండలం నుండి జంగారెడ్డిగూడెం ప్రాంతానికి లారీ టిప్పర్లతో వేల రూపాయలకు మట్టి విక్రయించి సొమ్ము చేసుకుంటు న్నారు. గుట్టలు, ప్రభుత్వ భూములు, కాలువల మట్టిని కొల్లగొడుతున్నారు. దీంతో పాటు సాగు చేయని వ్యవసాయ భూముల్లోనూ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి.మా దృష్టికి రాలేదుఇంచార్జ్ తహసీల్దార్.ఉదయ్. భీమలవారిగూడెం సమీపంలో మట్టి త్రవ్వకాలు జరుపుతున్నట్లు మా దృష్టికి రాలేదు.ఈ విషయం పై మా సిబ్బందితో విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. మట్టి తవ్వకాలకు సంబందించి ఎక్కడా అనుమతులు ఇవ్వలేదు అక్రమ పద్ధతిలో మట్టి త్రవ్వి తరలిస్తే చట్టపరమైన చర్యలు చేపడతాం.



## కాటన్ బ్యారేజీకి మంచిరోజులు



**చట్టం రాజమహేంద్రవరం ;**ధవళేశ్వరం కాటన్ బ్యారేజీకి పూర్వవైభవం రానుంది.కూటమి ప్రభుత్వం చొరవ కారణంగా ఈ వారంలో డ్రిప్ పథకం కింద రూ.146 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ వేసవి లోనే టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టనున్నారు. దీంతో బ్యారేజీ మనుగడకు ముప్పు తప్పినట్టయింది. గత ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా సరైన నిర్వహణ లేక కాటన్ బ్యారేజీ మరమ్మతులకు గురైంది. ఈ మేరకు ఢిల్లీలోని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యుసీ) 2022లో స్వయంగా పరిశీ లించి తక్షణం మరమ్మతులు చేయకపోతే సమస్య ఉత్పన్నమవుతుందని అప్పటి వైసీపీ ప్రభు త్వాన్ని హెచ్చరించింది. అయినా పట్టించు కోలేదు. గతేడాది జనవరి 11,12 తేదీల్లో ప్రపంచ బ్యాంక్ నిపుణుల బృందం బ్యారేజీని పరిశీలించి మొత్తం 117 గేట్లను మార్చి కొత్తవి అమర్చాలని సూచించింది. అయినా అప్పటి వైసీపీ ప్రభుత్వంలో కదలికలేదు. ధవళేశ్వరం నుంచి విజ్జేశ్వరం వరకూ 7 కిలోమీటర్ల పొడ వున బ్యారేజీకి 175 ఫ్లడ్ గేట్లు, 22 స్లూయి జ్‌లు కలిసి మొత్తం 197 ఉన్నాయి. గత ప్రభుత్వం అసలు బ్యారేజి నిర్వహణ పట్టిం చుకోకపోవడంతో చాలా గేట్లు నిర్వహణ కష్టమవుతోంది.ఆపరేట్ చేసే సమయంలో అవి మొరాయిస్తున్న సంగతి కూడా తెలిసింది.

**10.5 లక్షల ఎకరాల ఆయకట్టు**

వర్షాకాలంలో ఎగువ నుంచి వచ్చే వరద నీరంతా లక్షలాది టీఎంసీలు ధవళేశ్వరం కాటన్ బ్యారేజి గుండా దిగువకు వెళ్లాల్సిందే. ఎంత నీరు వచ్చినా 175 గేట్లు దాటి అంబే ద్కర్ కోనసీమ జిల్లా గుండా సముద్రంలోకి పోతుంది. అంతే కాకుండా ధవళేశ్వరం ఇరి గేషన్ సర్కిల్ పరిధిలో తూర్పుగోదావరి, కాకినాడ,అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లోని 10.5 లక్షల ఎకరాల ఆయ కట్టుకు బ్యారేజీ కారణంగానే నీరందుతుంది. 2 కోట్ల మంది ప్రజలకు మంచినీరు, పలు పరిశ్రమలకు నీరు లభిస్తోంది.బ్యారేజి ఏ మా త్రం దెబ్బతిన్నా ఏటిగట్టూ కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.ఇంతటి ప్రాధాన్యత ఉన్న బ్యారేజీ కాపాడడానికి వైసీపీ ప్రభుత్వం కనీ స ఆలోచన చేయలేదు.సీడబ్యుసీ నిపు ణులు 117 గేట్లు మొత్తం మార్చేయాలని చెప్పినా పట్టించు కోలేదు.ఇరిగేషన్ అధికారులు కొన్ని ప్రతిపాదనలు పంపినా బుట్టదాఖలు చేశారు.

**నిధులు మంజూరు ఇలా..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ బ్యారేజీని డ్యామ్ రిహేబిటేషన్ అండ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రామం (డ్రిప్)లో పెట్టారు. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ నుంచి గత జూన్‌లో అప్పటి డీఈ రమేష్ ఢిల్లీ వెళ్లి రూ. 150కోట్లతో ప్రతిపాదనలు ఇచ్చి వచ్చారు. ఇందులో గేట్లు రీప్లేస్‌మెంట్ , మరమ్మతులకు రూ.110 కోట్లు అంచనా వేశారు. ఎలక్ట్రికల్ , కేబుల్, కంట్రోలు ప్యానల్‌కు సుమారు రూ. 9.5కోట్లు అంచనా వేశారు. రోడ్ల నిర్మాణానికి రరూ.4 కోట్లు,సివిల్ వర్కుకు రూ.18 కోట్లు, భవన నిర్మాణానికి రూ.3 కోట్లు అంచనా వేశా రు. రూ. 150 కోట్లు ప్రతిపాదించగా రోడ్ల నిర్మాణం పూర్తికావడంతో రూ.146 కోట్లకు అనుమతిచ్చి శాంక్షన్ చేశారు.దీంతో బ్యారేజికి మంచిరోజులొచ్చినట్టు అయింది.

## కన్ఫ్యూజన్‌లో సీఎం రేవంత రెడ్డి


- ఎయిర్ పోర్టులు నిర్మించేది ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా
- అంతేకాని రాష్ట్ర ప్రభుత్వాలు కాదు నిర్మించేది
- తెలంగాణలోనూ ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని కిషన్‌రెడ్డి సూచించారు
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**చట్టం, హైదరాబాద్:** వరంగల్‌లోని మామునూరులో ఎయిర్ పోర్ట్ క్లియరెన్స్‌కు కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఈ నేపథ్యంలో ఆ క్రెడిట్ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనంటూ ఆ పార్టీ అగ్రనేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. అలాంటి వేళ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన చురకలంటించారు. తెలంగాణ సీఎం రేవంత రెడ్డి కన్ఫ్యూజన్‌లో ఉన్నట్లు ఉన్నారన్నారు. ఎయిర్ పోర్టులు నిర్మించేది ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అని గుర్తు చేశారు. అంతేకాని రాష్ట్ర ప్రభుత్వాలు కాదంటూ చురకలంటించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం భూసేకరణ మాత్రమే చేస్తుందని ఆయన వివరించారు. మీరు అధికారంలోకి వచ్చే నాటికీ తెలంగాణ రాష్ట్రం సర్ ప్లస్ (నిధులు మిగులు) రాష్ట్రంగా ఉందని.. కానీ నేడు అదే రాష్ట్రం అప్పుల పాలు ఎలా అయిందో జవాబు చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను ప్రజలకు చెప్పి.. వాటిని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఆగం చేశాయంటూ మండిపడ్డారు. తాము మాట ఇచ్చామని, అందుకు అనుగుణంగా వరంగల్ ఎయిర్ పోర్ట్‌ను ఇస్తున్నామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అందుకోసం ఎంత తొందరగా భూసేకరణ చేస్తారో చూస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సవాల్ విసిరారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, నిజామాబాద్‌లలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇక ఆ యా ప్రాంతాల్లో భౌగోళిక పరంగా సాధ్యాసాధ్యాలపై తమ టెక్నికల్ టీం సర్వే చేస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం ఇదే తరహాలో వ్యవహరించడంతో .. కేంద్ర మంత్రిపై విధంగా స్పందించారు. అంతేకాదు.. ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మించదని.. ఎయిర్ పోర్టు ఆథారిటి ఆఫ్ ఇండియా నిర్మిస్తుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

## నిజాయితీ ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై విచారణ జరిపించు..

- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాలు



**చట్టం,హైదరాబాద్:** మీ రాజకీయ ప్రయోజనాల కోసం సాంకేతికపరమైన విషయాలు నిర్లక్ష్యం చేసి ఆదరబాదరగా ఎస్ఎల్బీసీ పనులు పరిగెత్తించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కార్మికులు వద్దని వారిస్తున్నా వినకుండా వారిని మృత్యు కుహరంలోకి నెట్టారు. వారి ప్రాణాలు బలితీసుకొని ఇప్పుడు కుహనా ఏడ్పులు ఏడుస్తున్నారని మండిపడ్డారు. నీకు నిజాయితీ ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించు! దోషులు ఎవరో తేల్చు అని హరీశ్‌రావు సవాలు విసిరారు. పచ్చి అబద్ధాలు, పిచ్చి సెంటిమెంట్లు నోటికి వచ్చినట్టు కారు పూతలు బంద్ చెయ్ అని మండిపడ్డారు. ఒర్రితే పనులు కావు ఒళ్ళు వంచి పని చేస్తే పనులవుతాయని స్పష్టం చేశారు.

15 నెలలు అయినా నీకు జ్ఞానోదయం కాకపోవడం తెలంగాణ దౌర్భాగ్యం అని హరీశ్‌రావు విమర్శించారు. అసలు వాస్తవాలు మీకు తెలియక కాదు, అతి తెలివితో జనాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం నీది అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం 3900 కోట్లు ఖర్చు చేసి ఎస్ ఎల్ బీ సీ సొరంగం 11.48 కిలోమీటర్లు తవ్విన విషయాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని ప్రశ్నించారు. నిధులు ఖర్చు చేయకుండానే 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు అయ్యాయా? మీ హయాంలో డిండి ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదనేది అది అసలు నిజమని చెప్పుకొచ్చారు.కేసీఆర్ హయాంలో ప్రాజెక్టుల పనులు ఆగలేదు కనుకే రేవంత్ రెడ్డి అపుడు ఏం మాట్లాడలేదని హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ అంటే పచ్చని పంటలు, రేవంత్ రెడ్డి అంటే పచ్చి అబద్ధాలు అని ప్రజలకు స్పష్టంగా అర్థమైందని తెలిపారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితో మర్యాదపూర్వక సంబంధాలను నిర్వహించామన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి తరపున సూట్ కేసులు మోయలేదని.. ప్రజాభవన్‌లో కూర్చోబెట్టి పాదసేవ చేయలేదని.. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టలేదని తెలిపారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యథేచ్ఛగా రోజుకు 10వేల క్యూసెక్కులు తరలించుకుపోతున్నడని హరీశ్‌రావు తెలిపారు. ఇదేందని మేం ప్రశ్నిస్తే అడ్డుకోవాల్సింది పోయి, మా మీద రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు. నీకు చాతనైతే కృష్ణా నీటి విషయంలో చంద్రబాబుపై యుద్ధం ప్రకటించు.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. బీజేపీతో పగలు కుస్తీ రాత్రి దోస్తీ అని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనను సందర్శించడానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను ఎందుకు ఆపారని ప్రశ్నించారు. బీజేపీకి ఎందుకు స్వాగతం పలికారని అడిగారు. ఇప్పటివరకు ప్రమాదంపై బీజేపీ పల్లెత్తు మాట మాట్లాడలేదని అన్నారు.

ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై ఎన్డీయే స్పందించదని.. చిన్నారెడ్డి చేసిన ఆరోపణలపై సీబీఐ, ఈడీ, ఐటీ విచారించవని హరీశ్‌రావు విమర్శించారు. ఒకరు కొట్టినట్టు, మరొకరు ఏడ్చినట్టు చేసే డ్రామాలు బంద్ చేయాలన్నారు. ఇద్దరు కలిసి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టకండని సూచించారు.

## రేవంత్ రెడ్డి రాక్షస పాలనలో హైడ్రా జులుం! మండిపడ్డ దాసోజు శ్రవణ్



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలనలో హైడ్రా జులుం ప్రదర్శిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. తెలంగాణ అవుట్ డోర్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా వద్ద అనుమతులు ఉన్న హోర్డింగులను హైడ్రా అధికారులు అక్రమంగా తొలగిస్తూ, వేలాది కుటుంబాల జీవనాధారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాశనం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కోర్టు ఉత్తర్వులను హైడ్రా తుంగలో తొక్కిందని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. హైకోర్టు శనివారాలు, ఆదివారాల్లో హోర్డింగ్ తొలగింపులు చేయరాదని స్పష్టంగా ఆదేశించినా, హైడ్రా అధికారులు కోర్టు ధిక్కరిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. పెద్ద పెద్ద బిల్డర్స్ చెరువుల్లో ఆకాశహర్మ్యాలు కడుతుంటే తలూపని ప్రభుత్వం, పేద మధ్య తరగతి ప్రజలపై తన అధికార ప్రతాపాన్ని చూపించడం ఎంతవరకు న్యాయం? అని ప్రశ్నించారు దాసోజు శ్రవణ్.

హైడ్రా అధికారుల అక్రమార్జన.. వ్యాపారుల సంచలన ఆరోపణలు

హోర్డింగ్ యజమానులు, వ్యాపారులు హైడ్రా అధికారులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, తొలగించిన హోర్డింగ్ మెటీరియల్‌ను అవి అమ్ముకుంటున్నారని సంచలన విషయాన్ని బయటపెట్టారు. ఇదంతా వ్యాపారుల రక్తాన్ని పీల్చే కుట్ర కాదా? వేల కుటుంబాలు రోడ్డునపడే ప్రమాదం ఉందన్నారు. హోర్డింగ్ కార్మికులపై హైడ్రా దాడులకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు.ఈ వ్యాపారం మీద లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, హోర్డింగ్ కార్మికులపై హైడ్రా అధికారులు దాడులు చేశారని వ్యాపారులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ నిర్దయ పాలన వల్ల వారి జీవనాధారం నాశనమై రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేపటి నుంచి రోడ్డెక్కే పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం తాను చేస్తున్న తప్పును సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు.ఈ అక్రమాలను తక్షణమే ఆపకుంటే, రేపటి నుంచే రాష్ట్రవ్యాప్త నిరసనలు, ధర్నాలు నిర్వహించేందుకు వ్యాపారులు సిద్ధమవుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకుని ఈ రాక్షస పాలనకు అడ్డుకట్ట వేయాలని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. హైడ్రా గ్యాంగ్ రాజ్యాంగేతర శక్తిలా వ్యవహరించకూడదని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలపై చేస్తున్న జులుం ప్రయత్నాన్ని ఆపాలి! ప్రజా జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఏ నిర్ణయానికైనా కంచే చేను మేసినట్లు!! రేవంత్ రెడ్డి, ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి హైడ్రా గ్యాంగ్‌తో కలిసి రాక్షస పాలన సాగించొద్దు! అని దాసోజు శ్రవణ్ అన్నారు.

## రాము కుటుంబానికి బంజార సేవా సంఘం చేయూత



**భూపాల్ పల్లి చట్టం ప్రతినిధి :** చిట్యాల మండలము అందుకు తండా శివారు ఒంటిప్ప తండ గ్రామ వాసి అజ్మీర రాము మరణ వార్త తెలుసుకొని ఒంటిప్ప తండ గ్రామం లోని ఉద్యోగులు, స్నేహితులు, అందరు ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకొని ఆ కుటుంబానికి కొంత ఆర్థికసహాయం 27500 రూపాయలు వారి కుటుంబానికి అందించడం జరిగింది. రాము చిన్న వయసులో మరణించడం బాధాకరమైన విషయం అతనికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్న దృష్ట్యా ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయినందు వలన బంజార సేవా సంఘం ఒంటిప్ప తండ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంజార సేవా సంఘం గౌరవ అధ్యక్షులు భూక్య కిషన్, నాయక్ అధ్యక్షులు భూక్య రవినాయక్, ప్రధాన కార్యదర్శి భూక్య సమ్మలాల్, హాట్కర్. లక్ష్మన్ ఉపాధ్యక్షులు భూక్య సాయిరాం, కార్యదర్శి బానోత్ ప్రవీణ్, ట్రెసరరి భూక్య రాజు నాయక్, కార్యవర్గ సభ్యులు భూక్య జయపాల్, భూక్య రవీందర్, భూక్య శ్యామల్ సింగ్, మాలోత్ రమేష్, బానోత్ ప్రసాద్, దారావత్, రాజేష్, హాట్కర్ సాయి, బానోత్, రాజేష్, గుగులోత్ వినోద్, భూక్య బాబీ, భూక్య శ్యామల్ సింగ్, బానోత్ పృథ్వీ, భూక్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కపేట రిజర్వాయర్‌లో నీళ్లు నింపండి.. ఈఎన్‌సీ అనిల్‌కుమార్‌కు కేటీఆర్ సూచన



**చట్టం, సిరిసిల్ల రూరల్ / సిరిసిల్ల టౌన్:** కేసీఆర్ సర్కారు హయాంలో మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ చేసి సిద్ధం చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతులు సైతం పంటలు సాగు చేసుకున్నారని వారికి తప్పనిసరిగా నీళ్లు అందించాలని నీటి పారుదల శాఖ ఈఎన్సీ అనిల్ కుమార్‌కు సూచించారు. సిరిసిల్ల పర్యటనలో భాగంగా క్యాంపు కార్యాలయంలో కోనరావుపేట ప్రజాప్రతినిధులు కేటీఆర్‌ను కలిశారు. పంటలు ఎండిపోతున్నాయని.. రిజర్వాయర్ నింపి నీళ్లు అందివ్వాలని కోరారు. దీంతో వెంటనే కేటీఆర్ మిడ్ మానేరు ఎస్ఈ సుమతితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. తర్వాత ఈఎన్‌సీ అనిల్‌కుమార్ ఫోన్‌లో మాట్లాడారు.మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ చేసి సిద్ధం చేశామని రైతులు సైతం భారీగా పంటలు వేసుకున్నారరని ఈఎన్‌సీ అనిల్ కుమార్‌తో కేటీఆర్ అన్నారు. మిడ్ మానేరులో 16 టీఎంసీల నీటి నిలువ ఉందని వెంటనే రిజర్వాయర్‌లోకి విడుదల చేయాలని కోరారు. ఇటీవల కూడా ట్రయల్ రన్ చేయడంతో రైతులు 80 నుంచి 90మోటార్లు తెచ్చుకుని, విపరీతంగా పంటలు వేసుకున్నారని తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే దాదాపు 2 వేల ఎకరాల పంట ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతానికి 0.5 టీఎంసీల నీటి సరఫరా చేస్తే పంటలు ఎండకుండా కాపాడవచ్చని, తర్వాత మరికొంత నీటిని విడుదల చేయాలని సూచించారు. ఇదే విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడానని మీకు కూడా తాను ఈ విషయాన్ని చెబుతానని అన్నారని కేటీఆర్ తెలిపారు. మిడ్ మానేరు నుంచి మల్కపేటకు నీరు చేరేందుకు సుమారు 48 గంటల సమయం పడుతుందని కేటీఆర్ అన్నారు.

## తెలుగు భాషను కాపాడుకోవాలి : హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి రజిని




**చట్టం, ఖైరతాబాద్ :** దేశాన్ని సైనికులు కాపాడినట్లుగానే.. తెలుగు భాషను భాషాభిమానులు కాపాడుకోవాలని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి రజిని అన్నారు. లక్డీకపూల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ కాలేజీలో యువ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, కిన్నెర ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ‘తెలుగు వెలుగు’ పేరుతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ.. గతంలో ఆలిండియా రేడియోలో జాబులు, జవాబులు, పద్యాలతోరణం, కన్యాశుల్కం, ఆధునిక మహాభారతం, శ్రవ్యవాటిక తదితర అనేక కార్యక్రమాలను ప్రసారం చేస్తూ తెలుగు భాషను ప్రచారం చేసిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ వంగపల్లి విశ్వనాథం, కిన్నెర ఆర్ట్స్ సంస్థ కార్యదర్శి ఎం. రఘురాం, ఇరుకంటి వెంకటేశ్వర శర్మ, డాక్టర్ ఉప్పలపాటి కుసుమ కుమారి, డాక్టర్ ఫణింద్ర, ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్, యువభారతి కార్యదర్శి వెంకటరావు, రవీంద్ర, అశ్వినికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌లైట్ ఏరియాగా పీ అండ్ టీ కాలనీ.. సరూర్ నగర్‌లో 10 మంది ట్రాన్స్‌జెండర్లను అరెస్ట్..



**చట్టం, ఎల్‌బీ నగర్, :** సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పీ అండ్ టీ కాలనీ, కట్టకింద కల్లు కాంపౌండ్ ఏరియాను ట్రాన్స్‌జెండర్లు రెడ్ లైట్ ఏరియాగా మార్చేశారు. రాత్రి సమయాల్లో రోడ్లపై అబ్బాయిలను ఆకర్షిస్తూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు ట్రాన్స్‌జెండర్లు. స్థానికులు అందించిన సమాచారంతో.. శనివారం రాత్రి సరూర్‌నగర్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య , ఎహెచ్‌టియు ఇన్‌స్పెక్టర్ దేవేందర్ తమ బృందాలతో నిఘా పెట్టి.. 10 మంది ట్రాన్సజెండర్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి వద్ద ఉన్న ఫోన్‌స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించకుండా.. తదుపరి చర్యల నిమిత్తం సరూర్ నగర్ ఎంఆర్ఓ కార్యాలయం వద్ద హాజరు పరచి బైండోవర్ చేయడం జరుగుతుందని ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు. ఇలా భయభ్రాంతులకు గురిచేస్తూ, అసాంఘిక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఒక్కరోజే.. 100 కేసులు



**చట్టం, శ్రీకాకుళంక్రైం, :** మోటారు వాహన చట్టం లో కొత్త నిబంధనలను పోలీసులు పక్కాగా అమలు చేస్తున్నారు. శనివారం నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రాగా.. తొలిరోజు వాహనదారులకు పూలు ఇచ్చి.. అవగాహన కల్పించారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ తనిఖీలు చేశారు. శ్రీకాకుళంలో ఆది వారం ఒక్కరోజే 100 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. అందులో హెల్మెట్ ధరించని 18 మందికి రూ.వెయ్యి చొప్పున అపరాధ రుసుం విధించారు. వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని ట్రాఫిక్ సీఐ నాగ రాజు అన్నారు. ఏడురోడ్ల కూడలిలో నూతన మోటారు వాహన చట్టాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.

## కష్టాల సాగు..



**చట్టం, నరసన్నపేట, :** రబీసీజన్‌లో వరిపంట చేతికి వచ్చే సమయంలోరైతులకు సాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. సక్రమంగా సాగునీరు అందక పంట పొలాలు బీటలు వారుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడో కాలువలు, చెరువుల్లో ఉన్న నీటిని మోటారు ఇంజన్ల ద్వారా పంటకు అందించేందుకు అపసోపాలు పడుతున్నారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో వంశధార కాలువ దిగువన నరసన్నపేట, జలుమూరు, సారవకోట మండలాల్లో సుమారు 3 వేలు ఎకరాల్లో వరి సాగు చేశారు. రెడ్డిక పేట, గొట్టిపల్లి, కరగాం, నర్సింగపల్లి, జమ్ము, కంబకాయి. టెక్కలిపాడు, బసివాడ, గుగ్గులి, వెలుసోద, తాళ్లవలస, పాగోడు, జలుమూరు, బద్రి, గోపాలపురం తదితర గ్రామాల్లో రైతులు అధికంగా వరి పండిస్తున్నారు. గతేడాది మాదిరి సాగునీరు వస్తుందని ఆశించి.. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. కాగా.. వంశధార కాలువల ద్వారా సాగునీరు రాలేదు. దీంతో చివరి దశలో వరి పంట ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి రెండేసి నీటి ఇంజన్లు ఏర్పాటు చేసి నీరు కడుతున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత కూడా పెరగడంతో నీటితడులు చాలడం లేదని వాపోతున్నారు. ఎకరాకు రూ.20వేల వరకూ పెట్టుబడి పెట్టామని, పంట దక్కే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన చెందుతున్నారు. వేరుశనగ సాగు చేసిన రైతులదీ అదే పరిస్థితి. పోలాకి, నరసన్నపేట, జలుమూరు మండలాల్లోని చీడివలస, చెల్లాయివలస, జిల్లేడివలస, జమ్ము, తామరాపల్లి, టెక్కలిపాడు తదితర గ్రామాల్లో రైతులు ఈ ఏడాది వందలాది ఎకరాల్లో వేరుశనగ సాగు చేశారు. ప్రస్తుతం పంట చివరి దశకు చేరుకుంది. కాగా.. నీటి తడి ఉంటే కానీ వేరుశనగ పంట తీసేందుకు వీలుపడదు. దీంతో రైతులు సుదూర ప్రాంతాల్లోని కాలువలు, చెరువుల్లో ఉన్న నీటిని రెండు, మూడు మోటారు ఇంజన్ల సహాయంతో తోడి.. పంటకు అందిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎన్సీసీ కాలువ, మెయిన్ కాలువ ద్వారా ఈ నెలాఖరు వరకైనా నీటిని అందించాలని రైతులు కోరుతున్నారు. వంశధార నదిలో నీటిని ఎడమ కాలువ ద్వారా విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా.. గొట్టాబ్యారేజీలో నీటినిల్వలు లేకపోవడంతో కాలువల్లో నీరు విడిచిపెట్టడం లేదని ఇరిగేషన్ అ‌ధికారులు చెబుతున్నారు.

## నీరో చక్రవర్తిలా రేవంత్ పాలన

- **పాలన చేతకాక ప్రతిపక్షాలపై విమర్శలు**
- **మంత్రులు మాట వినడం లేదని స్వయంగా రేవంతే చెప్పారు**
- **బీసీల గురించి మాట్లాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తరా?**



**చట్టంహైదరాబాద్:** ఎస్ఎల్బీసీ వద్దకు వెళ్లేందుకు సీఎం రేవంత్ రెడ్డికి 8 రోజుల వరకు టైమ్ దొరకలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. తెలంగాణలో పాలన పడకేసిందని ఆయన విమర్శించారు. పాలన చేతకాక ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్రం కార్యాలయంలో ఎంపీ రఘునందన్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ లేకుండా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి వచ్చారని.. ఓ వేళ రాహుల్ గాంధీని కలిస్తే.. ఒక్క ఫోటో కూడా ఎందుకు విడుదల చేయలేదని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. పేరుకు మాత్రం పీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి సైతం బీసీలకు ఇవ్వాలని అధిష్టానానికి లేఖ రాయాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు ఎంపీ రఘునందన్ రావు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఓ ఉన్నతాధికారి.. గత ఐదేళ్లుగా డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మున్సిపల్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డికి పట్టు లేదన్నారు. ఇక వరంగల్‌లో ఏర్పాటు కానున్న మమునూరు ఎయిర్ పోర్ట్ గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని ఆయన స్పష్టం చేశారు. గద్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే తన ఫోటోలను కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల్లో వేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలంతా తిరిగి తమ సొంత గూటికి వెళ్లేందుకు సిద్ధమవుతోన్నారన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సౌమ్యుడని.. ఆయనపై మాట్లాడే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదన్నారు.

**రేవంత్‌కు కేటీఆర్ భయం..**


ఆరు మంత్రి పదవులను భర్తీ చేసుకోలేని దుస్థితిలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఎంపీ రఘునందన్ రావు కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీతో కలిసిన ఫొటో అధికారికంగా విడుదల చేశారని.. మరి రాహుల్ గాంధీని కలిసిన ఫోటో ఎక్కడ? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ రఘునందన్ రావు సూటిగా ప్రశ్నించారు. త్రిభాషా సిద్దాంతానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీనేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి కాంగ్రెస్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అయినా.. తెలంగాణలో ఉర్దూ భాష ఎందుకు రాస్తున్నారని ప్రశ్నించారు. 90 శాతం ప్రజలకు ఉర్దూ రాకున్నా.. బోర్డులపై ఎందుకు ఆ భాషను రాస్తున్నారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎవరికి భయపడి ఉర్దూ భాష రాస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన బల్ల గుద్ది ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడు అనుమతి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడరని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. మరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏ భాషలో మాట్లాడతారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత విమర్శలపై తాము మాట్లాడగలమని కానీ.. సిద్ధాంతం మీద.. ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధమన్నారు. వేదిక, సమయం చెప్పాలంటూ ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద ఏసీబీ కేసు పెట్టిందని.. దానికి కేంద్రానికి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. అయితే కేటీఆర్‌ను అరెస్ట్ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారన్నారు. అయినా.. గతంలో ఏసీబీ అరెస్ట్ చేసిన విషయాన్ని మరిచిపోయినట్లు ఉన్నారంటూ సీఎం రేవంత్‌కు చురకలంటించారు.

## యువతి మౌనపోరాటం



**చట్టం చోడవరం,:** భర్త అకాల మరణంతో ఆమె ఒంటరి అయ్యింది. నువ్వంటే ఇష్టం, పెళ్లి చేసుకుని అండగా ఉంటానని ఓ యువకుడు నమ్మించాడు. శారీరకంగా లోబరుచుకుని, బిడ్డ పుట్టిన తరువాత ముఖం చాటేశాడు. దీంతో ఆమె ఆదివారం ఆ యువకుడి ఇంటి ఎదుట మౌనపోరాటానికి దిగింది. ఇందుకు సంబంధించి ఆమె తెలిపిన వివరాలిలా వున్నాయి. చోడవరం పట్టణంలోని గాంధీగ్రామం సిటిజన్ కాలనీకి చెందిన మొల్లి నూకరత్నం భర్త కొంతకాలం క్రితం చనిపోయాడు. అప్పటికి వీరికి పిల్లలు కలగలేదు. భర్త చనిపోయిన తరువాత ఆమె స్థానికంగా ఒక బట్టల దుకాణంలో సేల్స్‌గరల్‌గా పనిచేస్తున్నది. ఈ దుకాణానికి ఎదురుగా కొమ్మోజు సతీశ్ అనే యువకుడు బైక్ మెకానిక్ షాపు నడుపుతున్నాడు. మూడేళ్ల క్రితం నూకరత్నంతో పరిచయం ఏర్పరచుకుని, ప్రేమిన్నానని చెప్పాడు. కొంతకాలం తరువాత అతని మాటలు నమ్మి, ఆమె కూడా ప్రేమించడం మొదలుపెట్టింది. పెళ్లి చేసుకుంటానని చెప్పి లక్ష్మీపురంలో ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. ఆ ఇంట్లోనే మూడుముళ్లు వేసి పెళ్లి చేసుకున్నట్టు చెప్పాడు. అనంతరం కాపురం కూడా చేయడంతో నూకరత్నం గర్భం దాల్చింది. తరువాత ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆస్పత్రిలో ప్రసవం సందర్భంగా బిడ్డ తండ్రిగా సతీశ్ పేరు నమోదు చేయాలని ఆమె కోరగా, అప్పటినుంచి ముఖం చాటేశాడు. ఈ విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకెళ్లగా, నూకరత్నంతో కాపురం చేసేందుకు అతను అంగీకరించలేదు. దీంతో తనకు న్యాయం చేయాలంటూ ఆదివారం ఉదయం బిడ్డతో సహా గాంధీగ్రామంలో సతీశ్ ఇంటి ఎదుట మౌనపోరాటానికి దిగింది. ఈ సందర్భంగా నూకరత్నం మీడియాతో మాట్లాడుతూ, సతీశ్‌కు గతంలోనే పెళ్లయ్యిందని, కానీ ఈ విషయం దాచిపెట్టి తనను పెళ్లి చేసుకున్నాడని, బిడ్డ పుట్టిన దగ్గర నుంచి దూరంగా వుంటున్నాడని చెప్పింది. అతనిపై అనకాపల్లి దిశ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ హాజరుకాకుండా తిరుగుతున్నాడని ఆరోపించింది. గత్యంతరం లేని స్థితిలో బిడ్డతో కలిసి న్యాయం కోసం ఆందోళనకు దిగాల్సి వచ్చిందని చెప్పింది. కాగా సతీశ్ ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న నూకరత్నంను మాజీ ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, గాంధీగ్రామం, నరసయ్యపేట సర్పంచ్‌లు గాడి అప్పారావు, ఉగ్గిన నాగబాబు, వైసీపీ నాయకులు శ్రీకాంత్, బైన ఈశ్వరరావు తదితరులు పరామర్శించారు. నూకరత్నంకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మహిళా లోకానికి స్ఫూర్తి భారత కోకిల సరోజినీ నాయుడు





దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో పోరాడారు.అందులో మహిళలు కూడా వున్నారు.వారిలో సరోజినీ నాయుడు ఒకరు.భారత కోకిలగా ప్రసిద్ధిగాంచిన సరోజినీ నాయుడు.. మహిళా చైతన్యానికి, స్వతంత్ర వ్యక్తిత్వానికి ప్రతీకగా నిలిచారు. అంతేకాదు, గొప్ప రచయిత్రి. ఉపన్యాసకురాలు.. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న నాటి గొప్ప దార్శనిక నేతలతో ఈమె ఒకరు. 1879 ఫిబ్రవరి 13న సాంప్రదాయ బెంగాలీ కుటుంబంలో జన్మించిన సరోజినీ నాయుడు తండ్రి డాక్టర్ అఘోరనాథ్ చటోపాధ్యాయ, తల్లి వరద సుందరి. నిజాం కాలేజీ తొలి ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేసిన అఘోర్‌నాథ్.. ఎనిమిది భాషలలో పండితుడు. తల్లి వరద సుందరి కూడా రచయిత్రి. ఈమె పలు కావ్యాలు, కథలు రాశారు.ఆమె 12 ఏళ్లకే మద్రాసు యూనివర్శిటీ నుంచి మెట్రిక్యులేషన్ పూర్తిచేసి రికార్డు నెలకొల్పారు. 13వ ఏటనే రచయితగా మారిన సరోజినీ రాసిన 'లేడీ ఆఫ్ ది లేక్' రచన చదివిన నిజాం నవాబు ఆమెను ప్రోత్సహించారు. ఉపకారం వేతనం ఇచ్చి వివిధ రంగాల్లో పరిశోధనలు చేయమని ఇంగ్లాండు పంపారు.గోపాల కృష్ణ గోఖలే సూచనలతో 1905లో కాంగ్రెస్ సభ్యురాలిగా చేరిన సరోజినీ నాయుడు.. 1915లో గాంధీజీని కలిసిన తర్వాత జాతీయోద్యమంలోకి ప్రవేశించారు. తన వాడియైన ప్రసంగాలు, ఉపన్యాసాలతో ప్రజలలో స్వాతంత్ర కాంక్షను రగిలించారు. ఐరిస్ వనిత అనిబిసెంట్ అధ్యక్షతన భారత మహిళా సమాఖ్య స్థాపన 1917లో ఏర్పాటుకు సహకరించి మహిళ ఓటు హక్కు కోసం సిఫారసు చేశారు. ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం ఆధ్వర్యంలో ముత్యాల గోవిందరాజులునాయుడిని కులాంతర వివాహం చేసుకుని.. మానవ జీవితానికి కుల, మతాల కన్నా మానవత్వమే ముఖ్యమని విశ్వసించారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి సామాజిక సేవలో విశేష కృషి చేశారు. మహిళలకు విద్య అవసరాన్ని వివరించిన ఆమె వారిలో చైతన్యాన్ని కలిగించే ప్రయత్నం చేశారు.సరోజినీ నాయుడు దేశంలోమొదటి మహిళా గవర్నర్. ఆమె యునైటెడ్ ప్రావిన్సెస్ (ప్రస్తుత ఉత్తరప్రదేశ్) గవర్నర్‌గానియమితులయ్యారు.1949 మార్చి 2న ఆమె తుదిశ్వాస విడిచారు.'బర్డ్ ఆఫ్ ది టైం', 'ది గోల్డెన్ థ్రెషోల్డ్', 'ది బ్రోకెన్ వింగ్స్', 'ఫెదర్ ఆఫ్ డాన్' ఆమె రచనలలో ప్రసిద్ధమైనవి. అంతేకాదు, 'ఫీస్ట్ ఆఫ్ యూత్, ది మ్యాజిక్ ట్రీ, ది విజార్డ్ మాస్క్, ఎ ట్రెజరీ ఆఫ్ పొయెం'లు సరోజినీ నాయుడు ఆంగ్ల సాహిత్యానికి మచ్చుతునకలు. ఆమె రాసిన ఇంగ్లీషు పద్యాలలో భారతీయ ఆత్మ ప్రతిఫలిస్తుంది. అంతేకాదు, పద్యాలను రాగయుక్తంగా, శ్రావ్యంగా వినసొంపుగా పాడటంతో ఆమెను 'భారత కోకిల' అనిపిలిచేవారు.

**- కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా.**

## సెంటిమెంట్ వల్లించడమే తప్పు..
## పాలమూరుకు ఒరగబెట్టిందేమీ లేదు..

- **సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు**



**చట్టం, హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయినా పాత చింతకాయ పచ్చడి వాగుడే వాగుతున్నాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్‌ను తిట్టడం తప్ప ప్రజలకు పనికొచ్చే విషయం ఒక్కటి కూడా మాట్లాడటం లేదని అన్నారు. కన్నతల్లికి పట్టెడన్నం పెట్టలేనోడు పినతల్లికి బంగారు గాజులు కొనిస్తాడట అని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారంటీల గురించి మాట్లాడటం చేతకాదు కానీ మూసీ ప్రక్షాళన లాంటి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. పదేపదే పాలమూరు బిడ్డను అంటూ, శుష్కమైన సెంటిమెంట్‌ను వల్లించడమే తప్ప పాలమూరుకు ఒరగబెట్టిందేమీ లేదని సీఎం రేవంత్‌రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. నిజానికి పాలమూరు బిడ్డలు పనిమంతులు, రేవంత్‌కు మాత్రం మాటలు ఎక్కువ చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ కు కృష్ణా బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించే కాదు, ఏ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. 68 శాతం కృష్ణ పరివాహక ప్రాంతం ఉన్న తెలంగాణ, 60 ఏండ్ల పాటు కృష్ణా జలాలు దక్కక అలమటించిందంటే అది ఎవరి పాపం అని నిలదీశారు.బంగారం పండే నల్లరేగడి భూములుండిన పాలమూరు జిల్లాను వలసల జిల్లాగా మార్చిన వంచకులు మీ కాంగ్రెస్ ముఖ్యమంత్రులే అని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణను కరువు కాటకాల పాలు చేసి 60 ఏండ్లు ఘోర కలిని సృష్టించింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమం నడుస్తుంటే బాబుకి ఊడిగం చేసిన రేవంత్.. ఇప్పుడు బాబును నొప్పించకుండా కృష్ణాజిల్లాల గురించి మాట్లాడాలనుకుంటున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ మంజూరు చేసిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని రేవంత్ అనడం జోక్ ఆఫ్ ద మిలీనియం అని అన్నారు.నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లు ఏది పడితే అది అనగల సమర్థులు మీరు అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. జలయజ్ఞం ధనయజ్ఞమని మాట్లాడింది మీ నోరే కదా అని గుర్తుచేశారు. శిలాఫలకాలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి మొబిలైజేషన్ అడ్వాన్సులు దండుకొని, కనీసం భూసేకరణ కూడా పూర్తి దగాకోరు చరిత్ర కాంగ్రెస్‌ది అని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నత్త నడక నడిచిన పనులను పరిగెత్తించి పూర్తి చేసింది బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. ఇది పాలమూరులో ఏ రైతును అడిగినా చెప్పే సత్యం అని అన్నారు. రివర్ వాటర్ పొలాలకు ఇచ్చింది రివర్స్ మైగ్రేషన్ పాలమూరులో జరిగేలా చేసింది బీఆర్ఎస్ అని చెప్పారు. ప్రాజెక్టుల పేరిట డబ్బులు దండుకోవడానికి ఈపీసీ విధానం తెచ్చి ఇష్టమున్నట్టు దోచుకుంది కాంగ్రెస్ నాయకులు అని మండిపడ్డారు. ఆనాడు తెలుగుదేశం నాయకుడిగా జలయజ్ఞం అవినీతి భాగోతాల గురించి నువ్వే మాట్లాడిన మాటలు మర్చిపోయావా అని ప్రశ్నించారు.కల్వకుర్తి ప్రాజెక్ట్ కింద 3.07లక్షల ఎకరాలు, నెట్టెంపాడు కింద 1.42లక్షల ఎకరాలు, బీమా కింద 1.58లక్షల ఎకరాలు, కోయిల్ సాగర్ కింద 38వేల ఎకరాలు, తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా ఆర్డీఎస్ కాల్వ కింద ఉన్న 55వేల ఎకరాలను స్థిరీకరించి, ఆర్డీఎస్ లో మొత్తం 87,500 ఎకరాలకు సాగు నీరు అందించింది బీఆర్ఎస్ కాదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. జూరాల జలాశయంలో కర్ణాటక ముంపు ప్రాంతాలకు పరిహారం చెల్లించి, మొదటిసారిగా జలాశయంలో 9 టీఎంసీల నీటిని నింపి, లక్ష ఎకరాలకు సాగు నీరు అందించినం.. అది మీ కండ్లకు కనబడదని అన్నారు. మిషన్ కాకతీయతో భాగంగా మహబూబ్ నగర్‌లో 1544 చెరువులు, నాగర్ కర్నూల్‌లో 2024, నారాయణ్ పేటలో 950, గద్వాల్ లో 563, వనపర్తిలో 1329 మొత్తం 6410 చెరువుల కింద 3లక్షల 22వేలు 579 ఎకరాలు స్థిరీకరించామని.. 66 చెక్ డ్యాంలు, ఐడీసీ లిఫ్ట్ ల కింద మరో 24వేల ఎకరాలు స్థిరీకరించామని తెలిపారు.పదేండ్ల కాలంలో ఒక్క ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే దాదాపు 12 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామని హరీశ్‌రావు తెలిపారు. పాలమూరు బిడ్డల కష్టాలు తీర్చామని.. ఈ చరిత్ర మీరు చెప్పకపోయినా, పదేండ్లు పచ్చగా పంటలు పండించుకున్న రైతులను అడిగితే చెబుతారని పేర్కొన్నారు. కృష్ణా బేసిన్‌లో నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం లేదంటే ఆ పాపం కాంగ్రెస్‌దే అని తెలిపారు. ఎత్తి పోతల పథకాల్లో ఎక్కడా ఒక్క పెద్ద రిజర్వాయర్ కూడా మీరు ప్రతిపాదించలేదని అన్నారు. కృష్ణా బేసిన్‌లో అన్ని ప్రాజెక్టుల్లో కలిపి కనీసం 20 టీఎంసీల నిల్వ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. కానీ, బీఆర్ఎస్ ఒక్క పాలమూరులోనే 67టీఎంసీల నిల్వ కెపాసిటీని అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయ సముద్రం ఇలా మొత్తం వందకి పైగా టీఎంసీల రిజర్వాయర్ల సామర్థ్యాన్ని మేము కదా ఏర్పాటు చేశామని ప్రశ్నించారు. ఒకవైపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు అడ్డుకోవడానికి కేసుల మీద కేసులు వేసి ఆలస్యమయ్యేటట్టు చేసింది మీ కాంగ్రెస్ నాయకులు కాదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మీరు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో వేసిన కేసుల వల్ల కాదా పాలమూరు రంగారెడ్డి పనులు జాప్యం జరిగిందని అన్నారు! మీరు సృష్టించిన అడ్డంకులను దాటి 80శాతం పనులు పూర్తి చేయగలిగిన నిబద్ధత తమదని చెప్పారు. మీరు ఆ కేసులు వేయకుంటే ఆ 20 శాతం కూడా పూర్తి అయిపోయేదని అన్నారు. పాలమూరుకు ఎన్నటికీ తీరని శాపం కాంగ్రెస్ పార్టీనే అని.. దత్తత తీసుకున్నానని చెప్పి దగా చేసిన చరిత్ర చంద్రబాబుది అని విమర్శించారు.

## చెరువుల హద్దుల నిర్ధారణలో గందరగోళం

**చట్టం సిటీబ్యూరో:** నగరంలో చెరువుల హద్దుల నిర్ధారణ, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లతో కూడిన ఫైనల్ నోటిఫికేషన్ చేయాల్సి ఉంది. చెరువు హద్దుల నిర్ధారణను హైకోర్టు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా...ప్రక్రియ చేపట్టడంలో అధికారులు తప్పులు చేస్తూనే ఉన్నారని పర్యావరణ, సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నగరంలో ఎర్రకుంట, నాచారం లేక్‌ల విషయంలోనూ అధికారులు రూపొందించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ... తప్పులకు తావు లేకుండా చెరువులకు హద్దులు గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ హెచ్ఎండీఏ అధికారుల నిర్లక్ష్యం, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల మధ్య లోపిస్తున్న సమన్వయం... నగరంలో చెరువుల నిర్వహణ దారుణంగా మారుతున్నదనే విమర్శలు వస్తున్నాయి.చెరువులకు పొంచి ఉన్న ప్రమాదంతార్నాక సమీపంలో ఎర్రకుంట, నాచారం లేక్ విషయంలో తప్పుడు కాడస్ట్రాల్ మ్యాపులు, సర్వే నెంబర్లతో వివరాలతో తప్పుగా రూపకల్పన చేసిన ఎఫ్టీఎల్ మ్యాపులతో చెరువులకు ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. లేక్ ప్రొటెక్షన్ కమిటీ నిబంధనలను అతిక్రమిస్తూ ఇతర చెరువుల మ్యాపులతో తప్పుడు నివేదికలను రూపకల్పన చేసి వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నట్లు పర్యావరణవేత్త లుబ్నా సార్వత్ ఆగ్రహం వక్తం చేశారు.

## సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు పట్టవా?



**చట్టంహైదరాబాద్:** సన్ ఫ్లవర్ రైతుల కష్టాలు మీకు పట్టవా..? అని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఇంకెప్పుడు ప్రారంభిస్తారు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో నూనె పంటలకు ప్రోత్సాహం కల్పిస్తే కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందుతుందన్నారు. ఎన్నికల కోడ్‌తో ముడిపెట్టకుండా.. తక్షణమే సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను తెరిచేలా ఆదేశాలు ఇవ్వండని హరీశ్‌రావు కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూనె గింజల ఉత్పత్తిని పెంచడానికి రైతులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సమయానికి రైతుబంధుతో పాటు సబ్సిడీలు అందజేసి నూనె గింజల పంటలను సాగు చేసేలా ప్రోత్సాహం కల్పించామని ఆయన లేఖలో ప్రస్తవించారు. సాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని, నాటి ప్రణాళికా బద్ధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నూనె పంటలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం పొద్దుతిరుగుడు (సన్ ఫ్లవర్) పంట కోతకు వచ్చింది. సన్ ఫ్లవర్ గింజలను విక్రయించడానికి ఇప్పటిదాకా రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. దీనివల్ల రైతులు రూ. 5,500 నుండి రూ. 6000 వరకు దళారులకు క్వింటాల్ చొప్పున విక్రయిస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. ఎన్నికల కోడ్ సాకులొద్దు..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాఫెడ్ ద్వారా సన్ ఫ్లవర్ నూనె గింజలకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేశామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈసారి కూడా రూ. 7280 మద్దతు ధరను నాఫెడ్ ప్రకటించిందని, కానీ ఇప్పటిదాకా కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారులకు విక్రయించడం వల్ల క్వింటాల్‌కు రూ. 1000 నుండి రూ. 2000 వరకు నష్టాన్ని చవి చూడాల్సిన దుస్థితి రైతులకు కలిగిందన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన తాను డిమాండ్ చేస్తున్నానట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ అలసత్వం కారణంగా తెలంగాణ వ్యవసాయం తిరోగమన దిశలో పయనిస్తున్నదని, నూనె పంటలు వేయాలంటేనే రైతులు ఆందోళన చెందే పరిస్థితులను మీరు కల్పిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి.. క్షేత్రస్థాయిలో సన్‌ఫ్లవర్ గింజలు పండించిన రైతుల కష్టాలను తొంగి చూడండన్నారు. రేపటి నుండే రాష్ట్రమంతటా సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్‌తో రైతుల కష్టాలకు ముడి పెట్టకుండా ఒక ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

## నాకు ఎలాంటి తేడాలు లేవు

- **నా నమ్మకాలు నావి.. ఎక్కడికైనా వెళ్తా**
- **సిద్ధాంతాలతో కూడిన రాజకీయాలకే ఎప్పుడూ కట్టుబడి ఉంటా**
- **కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్**



కర్ణాటక: ఇషా ఫౌండేషన్ నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొనడాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమర్థించుకున్నారు. అందర్నీ కలుపుకొని వెళ్లేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని చెప్పారు. అన్ని మతాలు, కులాలను తాను విశ్వసిస్తానని, సమాజంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలన్నదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని తెలిపారు. ''నాకు ఎలాంటి తేడాలు లేవు. కొందరికి అది నచ్చవచ్చు, మరికొందరికి నచ్చకపోవచ్చు'' అంటూ డీకే సూటిగా సమాధానం ఇచ్చారు. కర్ణాటకతో సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు అనుబంధం ఉందని, కావేరీ జలాల అంశంలోనూ ఆయన ఇన్‌వాల్‌వ్‌మెంట్ ఉందని డీకే తెలిపారు. ''సద్గురు కర్ణాటకకు చెందిన వారు. కావేరీ జలాల కోసం పోరాడారు. ఆయన వ్యక్తిగతంగా నన్ను ఆహ్వానించారు. ఆయనకు ఎందరో అభిమానగణం ఉన్నారు. వివిధ పార్టీలకు చెందిన అనేక మంది ఎమ్మెల్యేలు, నేతలు కూడా హాజరయ్యారు. నాకున్న వ్యక్తిగత నమ్మకం కారణంగానే నేను కూడా వెళ్లాను. నా నియోజకవర్గంలో ఎస్సీలు, ఎస్టీల మెజారిటీ ఉంది. నియోజకవర్గంలోని 99 శాతం బ్రాహ్మణుల ఓట్లు నాకు పడ్డాయి. బ్రాహ్మణుల ఓట్లన్నీ బీజేపీకి పడ్డాయని చెప్పగలమా? నేను ఎన్నడూ కుల, మత రాజకీయాలు చేయలేదు. సిద్ధాంతాలతో కూడిన రాజకీయాలకే నేను ఎప్పుడూ కట్టుబడి ఉంటాను'' అని డీకే చెప్పారు. బీజేపీకి తాను దగ్గరవుతున్నానంటూ కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన కొట్టివేశారు. తాను కాంగ్రెస్‌లోనే పుట్టానని స్పష్టం చేశారు.

## రేషన్ కోసం లక్షలకు పైగా దరఖాస్తులు



**చట్టం మేడ్చల్ ):** రేషన్‌కార్డుల కోసం లక్ష పైచిలుకు దరఖాస్తులు వస్తే ఇప్పటి వరకు 6,700 మంది లబ్ధిదారులకు మాత్రమే రేషన్ కార్డులు మంజూరయ్యాయి. మిగతా వారికి ఎదురుచూపులు తప్పడం లేదు. జిల్లావ్యాప్తంగా 1.42 లక్షల దరఖాస్తులు వచ్చాయి. జనవరి 26న వివిధ పథకాలను ప్రారంభించిన ప్రభుత్వం ..పథకాలను ప్రజలకు అందజేయడంలో మాత్రం అంతగా ముందుకు పోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. రేషన్‌కార్డులను కొంత మంది లబ్ధిదారులకు మాత్రమే అందజేశారు. అందజేసిన రేషన్ కార్డులు జారీ అయిన వెంటనే అమల్లోకి వస్తాయని అధికారులు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.కాగా మిగతా అర్హులకు రేషన్ కార్డులు ఎప్పుడు మంజూరు చేస్తారని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని చెబుతున్న ప్రభుత్వం.. మిగతా దరఖాస్తుదారులకు మంజూరు చేసేందుకు ఎందుకు ఇంత ఆలస్యం చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలోనే రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారని, జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చిన దరఖాస్తుదారులకు రేషన్ కార్డులు ఎప్పుడు అందజేస్తారని అధికారులకు అడుగుతున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com